
సంక్రాంతి పండగ వేళ భారీ స్థాయిలో కోడి పందేలు నిర్వహించడానికి నిర్వాహకులు చకచకా ఏర్పాట్లు చేస్తున్నారు. అంపాపురం, రామవరప్పాడులో హైటెక్ హంగులతో బరులు సిద్ధం చేశారు. వివిధ రకాల జూద క్రీడలతో ఇక్కడ కోట్ల రూపాయలు చేతులు మారనున్నాయి. ఇప్పటి వరకు ఉన్న బరులు కాకుండా కొత్తకొత్తగా బరులు వెలుస్తున్నాయి. ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది పందెం రాయుళ్లదే పైచేయిగా కనిపిస్తోంది. కూటమి నేతల కనుసన్నల్లో అనుచరులు 'బరి'తెగిస్తున్నారు.



ఈడుపుగల్లులో బరులు



రామవరప్పాడులో సిద్ధమైన బరులు

బరితెగించారు!

ఉమ్మడి జిల్లాలో కోడి పందేలకు భారీగా ఏర్పాట్లు

రూ.3కోట్లు పలికిన అంపాపురం బరి

- రామవరప్పాడులో భారీ సెట్టింగ్‌లు
- తెలంగాణ సరిహద్దుల్లో కొత్తగా బరులు
- రాజకీయ బలం ఉన్న బరుల వైపు చూడని పోలీసులు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : కోడి పందేల ముసుగులో ఆదాయాన్ని ఆర్జించే 'ఆట'లకు రంగం సిద్ధం చేశారు. సోమవారం నుంచి ఉమ్మడి జిల్లాలో కోడి పుంజులు కత్తులు కట్టుకుని గాల్లోకి ఎగరబోతున్నారు. ఈసారి భారీగా కోడిపందేల నిర్వహణకు ఏర్పాటు చేశారు. కోడిపందేలకు ఎలాంటి అనుమతులు లేవని, ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేస్తామని పోలీసు అధికారులు కొద్దిరోజులుగా హెచ్చరికలు జారీ చేస్తున్నారు. వాటిని పట్టించుకున్న దాఖలాలు ఎక్కడా కనిపించడం లేదు. మామిడి తోటల్లో, ఆట స్థలాల్లో, ఖాళీ ప్రదేశాల్లో, రైతుల పొలాల్లో ఇలా ఎక్కడ చూసినా కోడిపందేల బరులను నిర్వాహకులు సిద్ధం చేస్తున్నారు. పలు తోటలు, పొలాల్లో వేసిన బరులను పోలీసులు ట్రాక్టర్లతో దున్నేస్తున్నారు. కొన్నిచోట్ల మాత్రం బరులను బహిరంగంగానే ఏర్పాటు చేస్తున్నారు. వాటి వెనుక కూటమి నేతల బలం ఉండడంతో అటు వైపుగా పోలీసులు చూడడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

అందరి చూపు అంపాపురం వైపే!

ఉమ్మడి కృష్ణా జిల్లాలో అతిపెద్ద బరి అంటే అంపాపురం గుర్తుకొస్తోంది. ఇక్కడ నిర్వహించే బరుల్లో జరిగే కోడిపందేలకు ఎన్టీఆర్,కృష్ణా జిల్లాలతో పాటు పక్కనే ఉన్న పశ్చిమ గోదావరి జిల్లా నుంచి వస్తుంటారు. ఒక్క అంపాపురం బరిలోనే మూడు రోజులపాటు కోట్లాది రూపాయలు చేతులు మారుతుంటాయి. ఈ బరిని రూ.3కోట్లకు ఒక పార్టీ నేతలు కొనుగోలు చేసినట్టు సమాచారం. ఈ మొత్తాన్ని రాబట్టుకునేందుకు ఇక్కడ కోడిపందేలతోపాటు పేకాట, గుండాట, కోత ముక్కాటలు నిర్వహించడానికి రంగం సిద్ధం చేశారు. దీనితో పాటు మద్యం విక్రయాలకు ప్రత్యేకంగా ఒక స్టాల్‌ను ఏర్పాటు చేస్తున్నట్టు సమాచారం. వాస్తవానికి మద్యాన్ని షాపుల్లో తప్ప ఇతర ప్రదేశాల్లో విక్రయించడం నిషేధం. ఒకవేళ ఇలా విక్రయాలు చేస్తే అది బెల్టుషాపు కిందకు వస్తుంది. పొరుగు ప్రాంతానికి చెందిన వ్యక్తికి ఈ మద్యం స్టాల్‌ను కట్టబెట్టినట్టు విశ్వసనీయంగా తెలిసింది. దీనిపై స్థానికంగా దుమారం రేగుతోంది. ప్రభుత్వం కేటాయించిన షాపు ఇక్కడ ఉండగా బరుల్లో బెల్టు షాపును ఎలా ఏర్పాటు చేస్తారని సంబంధిత మద్యం వ్యాపారి గొడవ చేస్తున్నట్టు సమాచారం. ఇక్కడ బరులను క్యాసినో కింగ్ చీకోటి ప్రవీణ్ అనుచరులు నిర్వహిస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది.

వెలుస్తున్న కొత్త బరులు



పటమటలో..

ఎన్టీఆర్ జిల్లాలో అంబాపురం, జక్కంపూడి లోని పాముల కాల్వ ప్రాంతాల్లో బరులను ఏర్పాటు చేయడానికి ఇద్దరు ప్రజాప్రతినిధుల అనుచరులు సిద్ధమయ్యారు. ఇప్పటికే ఇక్కడ ఫుడ్‌స్టాల్, జూదం నిర్వహించే బల్లలను విక్ర యించేసినట్టు తెలిసింది. బిర్యానీ స్టాల్‌కు రోజుకు రూ.10వేలను నిర్ణయించారు. లోపల-బయట, గుండాట బల్లలను రూ.5లక్షలకు విక్రయించేసినట్టు సమాచారం. తెలంగాణకు సరిహద్దు గ్రామాలుగా ఉన్న గరికపాడు, బూదవాడ, తొర్రగుంటపాలెం, తిరుమలగిరి, జగ్గయ్యపేటలో బరులను ఏర్పాటు చేశారు. ప్రతి సంక్రాంతికి తెలంగాణ నుంచి వేలాది మంది పందేలకు వస్తుంటారు. ఈసారి వారిని సరిహద్దుల్లో నిలుపుదల చేయడానికి గరికపాడు, బూదవాడ గ్రామాల్లో కొత్తగా బరులు ఏర్పాటు చేశారు. పెనుగంచిప్రోలు, కంచికచర్లలో హైటెక్ జూదం నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్టు ప్రచారం నడుస్తోంది. పెనుగంచిప్రోలులో ఫంక్షన్ హాళ్లు ఎక్కువగా ఉన్నాయి. వాటిల్లో సంక్రాంతి సంబరాల ముసుగులో ఈ హైటెక్ జూదం నడపటానికి ప్రయత్నాలు చేస్తున్నారు. రామవరప్పాడులో ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు నివాసం ఉండే ఖరీదైన గేటెడ్ కమ్యూనిటీకి చెంతనే ఒక ప్రజాప్రతినిధి అనుచరులు కోడిపందేల బరులు ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకు గ్రామీణ ప్రాంతాలకు పరిమితమైన బరులు విజయవాడ నగరంలో అడుగుపెడుతున్నాయి. పటమటలంకలో డీమార్ట్ వెనుక భోగి నుంచి కనుమ వరకు పందేలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

బందరు మండలం రుద్రవరంలో భోగి మంట



నేడు భోగి

అంతటా పండుగ కళ!

గ్రామాల్లో పందెం కోళ్ల సందడి ● ప్రతి ఇంటా సంక్రాంతి వెలుగులు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ): తెలుగువారి సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అయిన సంక్రాంతిని మూడు రోజుల పాటు జరుపుకునేందుకు పల్లెలు, పట్టణాలు సిద్ధమయ్యాయి. చదువులు, ఉద్యోగాల కోసం దూర ప్రాంతాలకు వెళ్లిన వారు, ఇతర ప్రాంతాల్లో స్థిరపడినవారు స్వగ్రామాలకు తరలిరావడంతో పల్లెలన్నీ కళకళలాడుతున్నాయి. రంగవల్లులతో ప్రతి ఇంటా పండుగ వాతావరణం నెలకొంది. ఈ సారి పిల్లలకు పది రోజుల పాటు సెలవులు ఇవ్వడంతో వీలైనన్ని ఎక్కువ రోజులు పల్లెల్లో ఉండటానికి ప్లాన్ చేసుకున్నారు. ఇప్పటికే కుటుంబ సభ్యులందరితో కలిసి బంధువుల ఇళ్లు చుట్టేశారు. తెలిసిన వారి ఇళ్లకు వెళ్లి పలకరిస్తున్నారు. ఇళ్లలో కుటుంబ సభ్యులతో కలిసి పిండివంటలు ఆరగించటం దగ్గర నుంచి స్థానిక థియేటర్లలో సినిమాలు చూడటం వరకు బిజీగా గడుపుతున్నారు. సోమవారం భోగి పండగ కావడంతో భోగి మంటలకు సిద్ధం చేసుకున్నారు. చిన్నారులకు భోగి పళ్ల పోయటానికి ఏర్పాట్లు చేసుకున్నారు.

ఉత్సాహంగా 3కె రన్



ఆరోగ్యవంతమైన సమాజమే లక్ష్యంగా వీర్నాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో మచిలీపట్నంలో ఆదివారం నిర్వహించిన 3కె రన్‌కు యువత నుంచి విశేష స్పందన లభించింది. జిల్లా పరిషత్ సెంటర్‌లో ప్రారంభమైన ఈ రన్‌లో సుమారు 1800 మంది ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు.

కాసుల కక్కుర్తి

ఏపీటీడీసీ మాజీ అధికారి నిర్వాకం

- పాత తేదీలతో సంతకాలు చేసి ఫైల్స్ క్లియర్
- కాంట్రాక్టర్ల నుంచి రూ.లక్షల్లో వసూలు
- ఇప్పటి వరకు 8 ఫైల్స్‌కు క్లియరెన్స్.. మరో 10 ఫైల్స్‌పై దృష్టి
- వెళ్లిపోయిన అధికారి ధనకార్యాలకు సహకరిస్తున్న ఏపీటీడీసీ అధికారులు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ): పర్యాటకాభివృద్ధి సంస్థ (ఏపీటీడీసీ)లో సీటు వదిలినా.. ఆ మాజీ అధికారి అవినీతి కాంక్ష మాత్రం తీరలేదు. అందరూ పండగ హడావుడిలో ఉంటే ఆయన మాత్రం వెళ్లిపోయినశాఖలోని పాత ఫైల్స్ క్లియర్ చేసే పనిలో పడ్డాడు. సంక్రాంతి పండగ నేపథ్యంలో విజయవాడ వచ్చిన ఆ అధికారి ప్రాజెక్ట్స్ విభాగంలోని ఫైల్స్‌ను తెప్పించుకుంటూ పెండింగ్ ఫైల్స్‌ను పాత తేదీలతో సంతకాలు చేస్తూ అందిన కాడికి కాంట్రాక్టర్ల నుంచి కమీషన్లు దండుకుంటున్నాడు. ఫైల్‌కు రూ.లక్ష చొప్పున ఇప్పటి వరకు ఎనిమిది ఫైల్స్‌పై సంతకం చేసి రూ.8 లక్షలు చప్పరించినట్లు సమాచారం. ఈ పండగలోపు మిగిలిన ఫైల్స్‌ను కూడా పాత తేదీలతో క్లియరెన్స్ చేసి దండిగా సొమ్ములు తీసుకుని వెళ్లిపోవాలన్నది ఆయన ఉద్దేశం. వివరాల్లోకి వెళితే.. వైసీపీ ప్రభుత్వంలో ఏపీటీడీసీ ప్రాజెక్ట్స్ విభాగంలో గత ప్రభుత్వం చెప్పినట్టు తలాడించిన సదరు అధికారిని కూటమి ప్రభుత్వం రాగానే సొంతశాఖకు పంపింది. ఆయన గతంలో పబ్లిక్ హెల్త్ విభాగంలో పనిచేసేవారు. పబ్లిక్ హెల్త్ నుంచి ఏపీటీడీసీలోకి వచ్చారు. గత ఐదేళ్లూ వైసీపీ వీర విధేయ అధికారిగా పనిచేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక తిరిగి సొంత శాఖకు పంపించటం జరిగింది. సొంత శాఖకు వెళ్లిన మనసంతా ఏపీటీడీసీపైనే ఉంది. అవినీతి రుచి వదల్లేక.. ఏపీటీడీసీలో పెండింగ్ ఫైల్స్‌పై దృష్టి సారించారు. ప్రాజెక్ట్స్ విభాగంలోని ఒక డీఈ ద్వారా ఫైల్స్‌ను తాను ఉంటున్న ప్రాంతానికి తెప్పించుకుని పాత తేదీలతో సంతకాలు చేస్తున్నారు. ఫైల్స్ తీసుకువస్తున్న డీఈని కూడా సదరు మాజీ అధికారి ఏరికోరి తెచ్చుకున్నట్టు సమాచారం.

గురువుకు వందనం

- వైభవంగా తాడంకి జడ్పీ హెచ్‌స్కూల్ శతాబ్ది ఉత్సవం
- దేశ విదేశాల నుంచి తరలివచ్చిన పూర్వ విద్యార్థులు

4లో

పర్ణశాలలో 15 అడుగుల అంబేడ్కర్ విగ్రహం ఆవిష్కరణ

పైకప్పులేక, పిచ్చిమొక్కలతో కుదరవల్లి సంపద కేంద్రం



చెత్తగా..

నిరుపయోగంగా చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలు

మినీ బార్లుగా వాడుకుంటున్న మందుబాబులు

- యథేచ్ఛగా అసాంఘిక కార్యకలాపాలు
- పంచాయతీలకు సమకూరని అదనపు ఆదాయం
- గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం

పల్లెల్లో గత టీడీపీ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలు వైసీపీ పాలనలో తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యాయి. ఊరికి దూరంగా పిచ్చిమొక్కలు పెరిగి మందుబాబులకు మినీ బార్లుగా, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా తయారయ్యాయి. జిల్లావ్యాప్తంగా కోట్లాది రూపాయలతో నిర్మించిన ఈ కేంద్రాల్లో వినియోగంలో ఉన్న వాటిని చేతి వేళ్లపై లెక్కించవచ్చు. పంచాయతీల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్న ప్రస్తుత తరుణంలో వీటి గురించి కూడా పాలకులు పట్టించుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఆంధ్రజ్యోతి - గుడివాడ: జిల్లావ్యాప్తంగా ఉన్న 497 పంచాయతీలకు గాను 478 గ్రామాల్లో చెత్త సంపద తయారీ కేంద్రాల నిర్మాణం 2018లో అప్పటి టీడీపీ ప్రభుత్వంలో చేపట్టారు. వీటిలో 328 కేంద్రాలు వినియోగంలో ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. మరో 150 కేంద్రాలు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయి. 19 పంచాయతీల్లో వివిధ కారణాలతో అసలు నిర్మాణ పనులే చేపట్టలేదు. క్షేత్ర స్థాయిలో చెత్త సంపద తయారీ కేంద్రాలను పరిశీలిస్తే పదుల సంఖ్యలో మాత్రమే వర్మీ కంపోస్టు యూనిట్‌లు పనిచేస్తున్నాయి. గుడివాడ నియోజకవర్గం పరిధిలోని గుడ్లవల్లేరు మండలం కొతవరం, గుడివాడ మండలం మోటూరులో మాత్రమే చెత్త సంపద తయారీ కేంద్రాలు వినియోగంలో ఉన్నాయి. మిగిలిన చోట్ల వీటి ఊసే లేదు. జిల్లా వ్యాప్తంగా ఇదే పరిస్థితి. 2019 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన వైసీపీ చెత్త సంపద తయారీ కేంద్రాలను నిర్వీర్యం చేసింది. తడి, పొడి చెత్తను వేరు చేసి దానిని కటింగ్ చేసే యంత్రాల జాడ కూడా తెలియడం లేదు.

మినీ బార్లుగా సంపద కేంద్రాలు

ఐదేళ్ల పాటు జగన్ ప్రభుత్వం చెత్త సంపద తయారీ కేంద్రాల పట్ల నిర్లక్ష్యం వహించింది. ఊరికి దూరంగా కేంద్రాలు ఉండటంతో అవికాస్తా మినీ బార్లను తలపిస్తున్నాయి. గుడివాడ మండలం మల్లాయిపాలెంలో మోటూరు రోడ్డులో ఏర్పాటు చేసిన చెత్త సంపద తయారీ కేంద్రం ఎదురుగా వైన్ షాపును ఏర్పాటు చేశారు. దీంతో మందుబాబులు సంపద తయారీ కేంద్రాన్ని అడ్డాగా మార్చుకున్నారు. నందివాడ మండలం కుదరవల్లిలోని చెత్త సంపద తయారీ కేంద్రం పైకప్పులేక పోవడంతో ఇనుప రాడ్లు తుప్పుపట్టి, లోపలంతా పిచ్చి మొక్కలతో చిట్టడవిని తలపిస్తోంది. ఇలా అన్నీ చోట్ల నిరుపయోగంగా ఉన్న కేంద్రాలు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయి. కూటమి ప్రభుత్వం పంచాయతీల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్న ప్రస్తుత రుణంలో వీటిని వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.



పెదపారుపూడి మండలం వెంట్రప్రగడలో మద్యం బాటిళ్లు


డంపింగ్ యార్డులకే పరిమితం

గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి సేకరించిన చెత్తను సంపద తయారీ కేంద్రాల్లో రీసైక్లింగ్ చేస్తారు. ఎరువును తయారు చేసి విక్రయించడం ద్వారా పంచాయతీకి అదనపు ఆదాయం అందించడమే ఈ కేంద్రాల లక్ష్యం. అయితే ఎక్కడా కూడా ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పని చేస్తున్న దాఖలాలు లేవు. చెత్త సంపద తయారీ కేంద్రాలు అందుబాటులోకి రాకపోవడంతో డంపింగ్ యార్డులకే చెత్త పరిమితమైంది. దీంతో పంచాయతీ ఆదాయ వనరులు ప్రశ్నార్థకంగా మిగిలాయి. మేజరు పంచాయతీలకు డంపింగ్ యార్డులుండగా, మైనర్ పంచాయతీలకు యార్డు లేకపోవడంతో ఊరికి చివరగా చెత్తను డంప్ చేస్తున్నారు. ఆ తర్వాత ఆ చెత్తను కాల్చేస్తున్నారు.

పుస్తక పఠనం.. వ్యక్తిత్వ వికాసం

ముగిసిన విజయవాడ పుస్తక మహోత్సవం





విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఏర్పాటు చేసిన 35వ విజయవాడ పుస్తక మహోత్సవం ఆదివారంతో ముగిసింది. పుస్తక ప్రియుల సందడి, రచయితల పుస్తకాల ఆవిష్కరణలు, సభలతో ప్రతి రోజూ పండుగ వాతావరణాన్ని తలపించింది. ఎందరో ప్రముఖులు స్టాల్స్‌ను సందర్శించి తమ మనస్సుకు నచ్చిన పుస్తకాలను సొంతం చేసుకున్నారు. వ్యక్తిత్వ వికాసానికి పుస్తక పఠనానికి మించిన ఆయుధం లేదని స్పష్టం చేశారు.

బియ్యం మాయం కేసులో మరో నలుగురు అరెస్ట్

- న్యాయమూర్తి ఎదుట హాజరు.. 24 వరకు రిమాండ్
- మచిలీపట్నంలోని జైలుకు నిందితుల తరలింపు

మచిలీపట్నం, జనవరి12 (ఆంధ్రజ్యోతి): పేర్ని నాని గోడౌన్ నుంచి బియ్యం మాయం కేసులో మరో నలుగురు నిందితులను పోలీసులు ఆదివారం అరెస్ట్ చేశారు. మచిలీపట్నానికి చెందిన మాతా వెంకటసుబ్బారావు, పామర్తి నాగేశ్వరరావు, గోపిశెట్టి నాంచారయ్య, కందుల బాపూజీలను న్యాయమూర్తి ఎదుట హాజరు పరచగా, వారికి ఈ నెల 24వ తేదీ వరకు రిమాండ్ విధించినట్లు ఆర్‌పేట సీఐ ఏసుబాబు వెల్లడించారు. గోడౌన్ మేనేజర్ మానస్‌తేజ, మిల్లు యజమాని బాల ఆంజనేయులు, లారీ డ్రైవర్ మంగారావు సహకారంతో ఈ నలుగురు గోడౌన్ నుంచి బియ్యం కొనుగోలు చేసినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. బియ్యం కొనుగోలులో డొక్కు నాగరాజు అనే వ్యక్తి పేరు బయటకు వచ్చింది. అయితే అతను ఇటీవల మరణించారు. మిల్లు యజమాని బాలఆంజనేయులుతో నాగరాజుకు ఉన్న స్నేహం కారణంగా గోడౌన్ నుంచి బియ్యం కొనుగోలు చేసినట్లుగా పోలీస్ విచారణలో తేలింది. కాగా, పేర్ని నాని గోడౌన్‌లో బియ్యం మాయం కేసులో ఇప్పటి వరకు 10మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

క్యూఆర్ కోడ్.. బసవన్న!



సంక్రాంతి పర్వదినాల్లో గంగిరెద్దులను పల్లెటూర్ల నుంచి అలంకరించి పురవీధుల్లోకి తెచ్చి ఆడిస్తూ ప్రజలు ఇచ్చే బియ్యం, కూరగాయలు లేకుంటే చిల్లర గానీ తీసుకునే వారు..! ఇది నిన్నటి మాట. ఇప్పుడు అంతా ఆన్‌లైన్ లావాదేవీలే నడుస్తుండటంతో చిల్లర సమస్య లేకుండా గంగిరెద్దుకే క్యూఆర్ కోడ్ తగిలించి రావడం ఆశ్చర్యం కలిగించింది. ఆదివారం సమరం ఆస్పత్రి సమీపంలోని వాసవ్య నగర్‌లో గంగిరెద్దుకు క్యూఆర్ కోడ్ తగిలించి ఇంటింటికి వెళ్లి భిక్షాటన చేయడంతో చూసిన వారు ముచ్చటపడుతూ ఫోన్‌పే, గూగుల్ పేతో నగదును చెల్లించారు.

(కృష్ణలంక, ఆంధ్రజ్యోతి)

నగరం జనసంద్రం



కిటకిటలాడుతున్న బీసెంట్ రోడ్డు

సంక్రాంతి పండుగ వేళ నగరం జనసంద్రమైంది. రైల్వే స్టేషన్, పండిట్ నెహ్రూ బస్ స్టేషన్, ప్రధాన రహదారులన్నీ వాహనాలు, జనంతో కిక్కిరిసిపోయాయి. బీసెంట్ రోడ్డు ఇసుకేస్తే రాలనంతగా జనంతో నిండిపోయింది. ప్రయాణాలు కష్టమైనా కుటుంబసభ్యులతో పండగ జరుపుకొనేందుకు స్వస్థలాలకు చేరుకుంటున్నారు.

(విజయవాడ, ఆంధ్రజ్యోతి)



ప్రయాణికులతో కిక్కిరిసిపోయిన పండిట్ నెహ్రూ బస్ స్టేషన్





రైల్వే స్టేషన్‌లో రద్దీ



కర్ణాటక రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ లలితకు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న ఆలయ అధికారులు, అర్చకులు

కనకదుర్గమ్మ సేవలో కర్ణాటక రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి

వన్‌టౌన్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి) : దుర్గామల్లేశ్వర దేవస్థానంలో కనకదుర్గమ్మను ఆదివారం కర్ణాటక రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.లలిత దర్శించుకున్నారు. ఆమెకు అధికారులు ఆలయ మర్యాదలను కల్పించగా అమ్మవారి దర్శనానంతరం ఆలయ అధికారులు, అర్చకులు ప్రసాదం, చిత్రపటం, శేషవస్త్రం అందజేశారు.

ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

» జిల్లా కలెక్టర్ లక్ష్మీశ



కృష్ణలంక, జనవరి 12 (ఆంధ్రజ్యోతి) : సంక్రాంతి పండుగ ప్రజల జీవితాల్లో అద్భుత ప్రారంభాలకు నాంది పలికి ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని కోరుకుంటూ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సిరి సంపదలతో సంక్రాంతిని, కనువిందుగా కనుమని జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. కష్టాలను దహించే భోగిమంటలు, ధాన్యపు రాసులతో నిండిన గదులు, ఇంటి ముంగిట కళకళలాడే అందమైన రంగవల్లులు, చిన్నారుల చిరునవ్వులు, పిండి వంటల ఘుమఘుమలు, బంధుమిత్రుల సందళ్లు, బసవన్నల ఆటపాటలతో సంక్రాంతిని ఆనందోత్సాహాల నడుమ అంగరంగ వైభవంగా జరుపుకోవాలన్నారు. మకర సంక్రాంతి ప్రజల జీవితానికి ప్రకాశాన్ని అందించాలని, ప్రతి ఇంటినీ ఆనందంతో నింపాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

ఆహార ఉత్పత్తుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాల్సిందే

» ప్రత్యేక బృందాలతో ముమ్మర తనిఖీలు : కలెక్టర్ లక్ష్మీశ



తనిఖీలు చేస్తున్న ఆహార భద్రతా అధికారులు

కృష్ణలంక, జనవరి 12 (ఆంధ్రజ్యోతి) : ఆహార ఉత్పత్తుల ప్రమాణాలను కచ్చితంగా పాటించాల్సిందేనని, ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ ఆదివారం ఓ ప్రకటనలో స్పష్టం చేశారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో వుంచుకొని ఉత్పత్తులు అత్యంత నాణ్యంగా వుండేలా చూసుకోవాల్సిందేనన్నారు. పండగ వేళ ఆహార భద్రత అధికారులతో కూడిన ప్రత్యేక బృందాలు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. తనిఖీల్లో సేకరించిన నమూనాల్లో ఏమైనా కల్తీగాని, నాణ్యత లోపంగాని వుంటే చర్యలు తప్పవన్నారు. ఆహార భద్రత, ప్రమాణాల చట్టం-2006 పటిష్ట అమలుకు వివిధ శాఖల సమన్వయంతో కృషిచేయడం జరుగుతుందన్నారు. ఆహార భద్రత కమిషనర్, కలెక్టర్ ఆదేశాలు మార్గదర్శకాల మేరకు విజయవాడలోని పలు స్వీట్ షాపులు, బేకరీల్లో తనిఖీలు నిర్వహించినట్టు జాయింట్ ఫుడ్ కంట్రోలర్ ఎన్.పూర్ణచంద్రరావు తెలిపారు. స్పెషల్ డ్రైవ్ చేపట్టి నమూనాలు సేకరించామని, వీటిని ల్యాబ్‌కు పంపినట్టు తెలిపారు. ల్యాబ్ రిపోర్టుల ఆధారంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

ఎమ్మెల్యే కొలికపూడిపై చర్యలు తీసుకోండి

» తహసీల్దార్ కార్యాలయం ఎదుట వైసీపీ నేతల ఆందోళన

ఎ.కొండూరు, జనవరి 12 (ఆంధ్రజ్యోతి) : గిరిజన మహిళాపై దాడిచేసి, ఆమె ఆత్మహత్యాయత్నానికి కారణమైన తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు, ఆయన అనుచరులపై కఠిన చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ వైసీపీ నేతలు, బాధిత మహిళ కుటుంబసభ్యులు ఎ.కొండూరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. స్థానికంగా సీసీరోడ్డు వివాదం విషయంలో ఎమ్మెల్యే, ఆయన అనుచరులు కలసి భూక్యా కృష్ణ, అతడి భార్య చంటిని దూషిస్తూ దాడికి పాల్పడ్డారని, దాంతో మనస్థాపం చెందిన చంటి పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నం చేసి ఆసుపత్రిలో చావుబతుకుల మధ్య ఉందని అన్నారు. దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ఎ.కొండూరు ఎస్ఐ చల్లా కృష్ణకు ఫిర్యాదు చేసినట్టు చెప్పారు. ఇదిలా ఉండగా ఎమ్మెల్యే తన అనుచరులపై కేసు నమోదు కాకుండా రాజీయత్నాలు చేసినట్టు సమాచారం. తరచు వివాదాలు, వర్గ రాజకీయలతో రచ్చకెక్కుతున్న ఎమ్మెల్యే తీరుపై తెలుగు తమ్ముళ్ల తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు.

బాబు కృషితోనే గ్రీన్‌కో ప్రాజెక్టు

» మంత్రి టీజీ భరత్

అమరావతి, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): ఓర్వకల్లులో నిర్మించిన గ్రీన్‌కో ఇంటిగ్రేటెడ్ రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టు దేశానికే తలమానికం అని పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. 2014లో చంద్రబాబు సీఎం అయ్యాక ముందుచూపుతో ఈ ప్రాజెక్టును రాష్ట్రానికి తీసుకొచ్చారని తెలిపారు. ఈ ప్రాజెక్టును రాష్ట్రంలో నెలకొల్పేందుకు గ్రీన్‌కో ఎనర్జీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ 2018లోనే ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుందన్నారు. అయితే ఇప్పుడు కొందరు వ్యక్తులు ప్రాజెక్టు జగన్ విజన్ అని చెప్పడం ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు. వాస్తవానికి గత వైసీపీ ప్రభుత్వం ఈ ప్రాజెక్టు విషయంలో అనేక ఇబ్బందులు సృష్టించిందని, అనుమతుల జారీపై జగన్ ప్రభుత్వం తీవ్ర జాప్యం చేసిందని తెలిపారు. ప్రాజెక్టును సరైన విధానంలో ముందుకు తీసుకెళ్లాలన్న ఆలోచన కూడా వైసీపీకి లేదన్నారు. దీనిపై ప్రజలకు వాస్తవాలు తెలియాలని ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

గురువుకు వందనం

» వైభవంగా తాడంకి జడ్పీహెచ్ స్కూల్ శతాబ్ది ఉత్సవం » దేశ విదేశాల నుంచి తరలివచ్చిన పూర్వ విద్యార్థులు

» చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుచేసుకొని తన్మయత్వం » చరిత్రాత్మక వేడుక : మంత్రి కొల్లు రవీంద్ర





సభలో మాట్లాడుతున్న మంత్రి కొల్లు రవీంద్ర, శతాబ్ది పైలాన్ ఆవిష్కరిస్తున్న యలమంచిలి శివాజీ

పమిడిముక్కల, జనవరి 12 (ఆంధ్రజ్యోతి) : దూరదృష్టితో పాఠశాల ప్రారంభించి ఎందరికో విద్యాబుద్ధులు నేర్పి, వారి ఉన్నతికి బాటలువేసిన తాడంకి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా కలసి శతాబ్ది ఉత్సవాలు జరుపుకోవడం చరిత్రాత్మకమని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. తాడంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థి, రాజ్యసభ మాజీసభ్యుడు యలమంచిలి శివాజీ అధ్యక్షతన ఆదివారం జరిగిన శతాబ్ది ఉత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పాఠశాలలో విద్యనభ్యసించి దేశ విదేశాల్లో స్థిరపడిన వారందరూ పాఠశాల, రాష్ట్రాభివృద్ధిలో పాలుపంచుకోవాలన్నారు. తాడంకి పాఠశాల అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని ఎంపీ బాలశౌరి అన్నారు. పూర్వ విద్యార్థులు కలసి శతాబ్ది ఉత్సవం ఘనంగా జరుపుకోవడం సంతోషకరమన్నారు. పూర్వవిద్యార్థులు శతాబ్ది ఉత్సవం జరుపుకోవడం నియోజకవర్గానికి గర్వకారణమని పామర్రు ఎమ్మెల్యే వర్లకుమార్‌రాజా అన్నారు. ఎందరినో ఉన్నత స్థాయికి చేరుకునేలా తీర్చిదిద్దిన నాటి ఉపాధ్యాయులు చిరస్మరణీయులని పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. పాఠశాల ప్రారంభించిన అప్పటి మునసబు యలమంచిలి పిచ్చయ్య కాంస్య విగ్రహం పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేయాలని గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. విగ్రహ ఏర్పాటుకు తనవంతు రూ.50వేలు విరాళం ప్రకటించారు.

పాఠశాలలో విద్యనభ్యసించిన రోజులను రాజ్యసభ మాజీసభ్యుడు యలమంచిలి శివాజీ గుర్తు చేసుకున్నారు. విద్యనేర్పిన నాటి గురువులు, ఇప్పటి ఉపాధ్యాయులకు పోలిక వివరించారు. ఎంతో విశిష్టత కలిగిన తాడంకి పాఠశాలలో స్కిల్ డెవలప్‌మెంట్, పాలిటెక్నిక్ కోర్సులు ఏర్పాటుచేయాలన్నారు. పాఠశాల ఆవరణలో శతాబ్ది ఉత్సవ పైలాన్‌ను పూర్వవిద్యార్థులతో కలసి శివాజీ ఆవిష్కరించారు.

నాటి ఉపాధ్యాయులకు సత్కారం

పాఠశాల పూర్వపు ఉపాధ్యాయులను ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో యలమంచిలి శివాజీ, ఎమ్మెల్యేలు కుమార్‌రాజా, వెంకట్రావు సత్కరించారు. పాఠశాల పూర్వ విద్యార్థులు గురజాడ వెంకటేశ్వరరావు, వై.వెంకటేశ్వరరావు, బసవయ్యలను ఉచిత రీతిన సన్మానించారు.

దేశ విదేశాల నుంచి వచ్చిన పూర్వవిద్యార్థులు

తాడంకి పాఠశాలలో విద్యనభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకున్నవారితో పాటు యూఎస్, ఆస్ట్రేలియా, పలుదేశాల్లో ఉంటున్న ఎనిమిది మంది కలసి వేదికపై ఉత్సాహంగా గడిపారు. ఉత్సవ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు జక్కా శ్రీనివాసరావు, మస్తాన్‌రావు, హెచ్‌ఎం ప్రసాద్, తాడంకి సర్పంచ్ జంపాన ధనలక్ష్మి, మంటాడ సర్పంచ్ వీరమ్మ, డీ వైఈవో పద్మారాణి, పూర్వ విద్యార్థి యలమంచిలి వెంకటేశ్వరరావు, ప్రముఖులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో ఉన్నత స్థాయికి ఎదగాలి

» మంత్రి కొల్లు రవీంద్ర



బహుమతి ప్రదానోత్సవ సభలో మాట్లాడుతున్న మంత్రి రవీంద్ర

మచిలీపట్నం టౌన్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి) : యువత లక్ష్యసాధనకు పట్టుదల, కృషి, క్రమశిక్షణతో ముందుకు సాగాలని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. వీర్నాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా పరిషత్ సెంటర్ నుంచి కోనేరుసెంటర్ వరకు 3కె రన్ నిర్వహించారు. తొలుత పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ జెండా ఊపి 3కె రన్‌ను ప్రారంభించారు. 1800 మంది పాల్గొన్న 3కె రన్‌లో జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రామకృష్ణ, ఎంపీ వల్లభనేని బాలశౌరి కుమారులు అనుదీప్, అఖిల్, ఇంటర్ జిల్లా అధికారి సాల్మన్‌రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోనేరుసెంటర్‌లో లక్కీడిప్ ద్వారా 25 మందికి రూ. 5వేల చొప్పున నగదు బహుమతులు, 10 కన్సొలేషన్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి రవీంద్ర మాట్లాడుతూ, యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలన్నారు. ప్రతి రోజూ నడక, వ్యాయామం, యోగ చేయడం వల్ల ఆరోగ్యం బాగుంటుందన్నారు. ఆరోగ్యవంతమైన సమాజం నిర్మించేందుకు వీర్నాల ఫౌండేషన్ ఏర్పాటు చేసిన 3కె రన్ దోహదపడుతుందన్నారు. ఎంపీ వల్లభనేని బాలశౌరి మాట్లాడుతూ, ఎన్ఆర్ఐ వీర్నాల బాలాజీ యువతలోని నైపుణ్యాలను వెలికితీసేందుకు ఐదు రోజులుగా వివిధ కార్యక్రమాలు నిర్వహించారన్నారు. గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ, వ్యాయామం ప్రతి ఒక్కరికి అవసరమన్నారు. పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ, వీర్నాల ఫౌండేషన్ వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ యువతను ప్రోత్సహిస్తోందన్నారు. ఐజీ అశోక్‌కుమార్ మాట్లాడుతూ, యువత క్రమశిక్షణతో ఉంటూ తమ జీవితాలను తీర్చిదిద్దుకోవాలన్నారు. ఎస్పీ ఆర్.గంగాధరరావు మాట్లాడుతూ, ఇటీవల నిర్వహించిన యువకెరటాలతో పాటు వీర్నాల ఫౌండేషన్ నిర్వహించిన వివిధ పోటీలు జిల్లా, నగర ప్రజలను చైతన్యపరిచాయన్నారు. జనసేన ఇన్‌చార్జి బండి రామకృష్ణ మాట్లాడుతూ, యువతకు ఆటపాటలతో పాటు చదువు కూడా అవసరమన్నారు. వీర్నాల ఫౌండేషన్ అధ్యక్షుడు వీర్నాల బాలాజీ అధ్యక్షత వహించిన సభలో మండలి వెంకట్రామ్, మాదివాడ రాము, మానస తదితరులు పాల్గొన్నారు.

యూనివర్సిటీల్లో జీతాలు ఆపలేదు

» ఉన్నత విద్యామండలి

అమరావతి, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): యూనివర్సిటీల్లో బోధన, బోధనేతర సిబ్బందికి యథావిధిగా జీతాలు అందుతున్నాయని, కొన్ని యూనివర్సిటీల్లో సాంకేతిక కారణాలతో ప్రక్రియ నిలిచిపోవడం మినహా ఎక్కడా జీతాలను ఆపలేదని ఉన్నత విద్యామండలి ఇన్‌చార్జ్ కార్యదర్శి టీవీఎస్ కృష్ణమూర్తి తెలిపారు. వర్సిటీల్లో జీతాలు ఆగిపోయాయనే ప్రచారంపై ఆదివారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. జేఎన్‌టీయూ అనంతపురం, బీఆర్ అంబేడ్కర్ యూనివర్సిటీ, బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ, ఆంధ్రా యూనివర్సిటీలు సాంకేతిక కారణాలతో జీతాల బిల్లులు సకాలంలో అప్‌లోడ్ చేయలేదని, అందువల్ల అక్కడ జీతాలు ఆగాయన్నారు. ఒకట్రెండు రోజుల్లో ఈ నాలుగు వర్సిటీల్లోని సిబ్బందికి కూడా జీతాలు జమ అవుతాయని తెలిపారు.

మోడల్ స్కూళ్లలో కారుణ్య నియామకాలు చేపట్టాలి

అమరావతి, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): మోడల్ స్కూల్స్‌లో పనిచేస్తూ చనిపోయిన ఉపాధ్యాయుల కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాల కింద ఉద్యోగాలు ఇవ్వాలని మోడల్ స్కూల్స్ ప్రోగ్రెసివ్ టీచర్స్ సంఘం అధ్యక్షుడు కె.శివశంకర్‌రెడ్డి ఓ ప్రకటనలో కోరారు. గత పదేళ్లలో 25 మంది టీచర్లు చనిపోయారని, 010 పద్దు కింద జీతాలు ఇస్తున్నా కారుణ్య నియామకాలు చేపట్టడం లేదని తెలిపారు. సర్వీసు రూల్స్‌తో సబంధం లేకుండా ప్రభుత్వ, జిల్లా పరిషత్ టీచర్ల తరహాలో కారుణ్య నియామకాలకు అనుమతి ఇవ్వాలని ఆయన కోరారు.

అమరావతి రాజధానిలో మరో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం

» ప్రీమియర్ లీగ్ పోటీల ప్రారంభోత్సవంలో ఎంపీ కేశినేని శివనాథ్



వన్‌టౌన్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి) : అమరావతి రాజధానిలో మరో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం రాబోతుందని విజయవాడ ఎంపీ, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు కేశినేని శివనాథ్ అన్నారు. రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఫ్లై డే ఆఫ్ మంగళగిరి పేరుతో ఏసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఈనెల 12 నుంచి 23వ తేదీ వరకు మంగళగిరిలో ప్రీమియర్ లీగ్ (ఎంపీఎల్) సీజన్-3 రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ఆదివారం శివనాథ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ, మంగళగిరి ప్రజలు చాలా అదృష్టవంతులని, మంత్రి నారా లోకేశ్ మంగళగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే విషయంలో అందరికంటే ముందున్నారని కొనియాడారు. గతంలో నియోజకవర్గ స్థాయికే పరిమితమైన క్రికెట్ పోటీలను ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) సహకారంతో ఈ ఏడాది నుంచి రాష్ట్రస్థాయిలో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలకు మంగళగిరి జట్టుతో పాటు రాష్ట్రంలోని 13 ఉమ్మడి జిల్లాల నుంచి ఒక్కొక్క జట్టు పాల్గొంటుందన్నారు. ఫైనల్ మ్యాచ్ జనవరి 23న జరుగుతుందని, ఆ రోజే బహుమతి ప్రదానోత్సవం ఉంటుందన్నారు. తొలుత క్రీడాకారులను పరిచయం చేసుకుని, కొద్దిసేపు క్రికెట్ ఆడారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య సంఘ నాయకులు సంకా బాలాజీ గుప్తా, టీడీపీ నాయకులు టి.పార్థసారథి, పర్వత మధు, ఎం.శివశేషయ్య, జి.దుర్గారావు, షేక్ రియాజ్, ఎం.వెంకట్, ఎ.భూలక్ష్మి, కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఐబిఎస్ కంపెనీ క్యాలెండర్ ఆవిష్కరణ..

మంగళగిరి ఏసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఆదివారం ఎంపీ కేశినేని శివనాథ్ హైదరాబాద్‌కు చెందిన ఐబిఎస్ ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ కన్సల్టేషన్ కంపెనీ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. సంస్థ ఎండీ వడ్లమూడి హర్షకి ఎంపీ శుభాకాంక్షలు తెలిపారు.

అంబేడ్కర్ విగ్రహావిష్కరణ

గూడూరు, జనవరి 12 (ఆంధ్రజ్యోతి) : దేశంలో అందరూ స్వేచ్ఛగా జీవిస్తున్నారంటే అది బాబాసాహెబ్ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగం వల్లేనని శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు అన్నారు. ఆదివారం గూడూరు మండలం పర్ణశాలలో రూ.30 లక్షలతో 15 అడుగుల అంబేడ్కర్ విగ్రహాన్ని మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ బాలశౌరిలతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మోషేన్‌రాజు మాట్లాడుతూ, భారత రాజ్యాంగాన్ని రాసే అవకాశం అంబేడ్కర్‌కి వచ్చిందంటే చదువుకోవడం వల్లే సాధ్యమైందన్నారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లలకు ఉన్నత విద్యను అందించాలన్నారు. మంత్రి రవీంద్ర మాట్లాడుతూ, అంబేడ్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన రిజర్వేషన్ హక్కుల వల్లే తాము ఈ స్థాయిలో ఉన్నామన్నారు. కార్యక్రమంలో పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ, నిడుమోలు మాజీ ఎమ్మెల్యే పాటూరి రామయ్య, పత్తిపాడు ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్, ఐపీఎస్ అధికారి మోకా సత్తిబాబు, జనసేన మచిలీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రామకృష్ణ, పంచాయతీ రాజ్ డీఈ కైలా బాలకృష్ణ, కనిగంటి భాస్కరరావు, వేము కోటేశ్వరరావు, బోనీగల రామారావు, కొనకళ్ల బుల్లయ్య, యుగంధర్‌బాబు, న్యాయవాది వేము కోటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యుడు జక్కా ధర్మారాయుడు, సర్పంచ్ చిన్నం వెంకటరమణ, గొట్రు కోటేశ్వరరావు, బడుగు గోపాలకృష్ణమూర్తి, సదర్ల రాజశేఖర్, గూడపాటి సోమశేఖరరావు, తదితరులు పాల్గొన్నారు. ప్రజా గాయకుడు రంగం రాజేష్ అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.



అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి రవీంద్ర, శాసనమండలి చైర్మన్ మోషేన్‌రాజు తదితరులు



పుస్తకాలే నిజమైన సంపద

» పుస్తక మహోత్సవం ముగింపు సభలో వక్తలు

విజయవాడ కల్చరల్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి) : ప్రపంచంలో ఎన్ని సంపదలున్నా, మనిషికి నిజమైన విలువ మంచి పుస్తకం వల్లే వస్తుందని, పుస్తకం మనిషికి ఎప్పటికీ దూరం కాదని గజల్ శ్రీనివాస్ చెప్పారు. 35వ విజయవాడ పుస్తక మహోత్సవం ఆఖరి రోజు రామోజీరావు సాహిత్య వేదికపై నిర్వహించిన ముగింపు సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, వ్యక్తుల్లో మానవత్వాన్ని పెంచేందుకు, సర్వమానవ సౌభ్రాతృత్వాన్ని పెంపొందించేందుకూ సాహిత్యం దోహదం చేస్తుందన్నారు. జి.మాల్యాద్రి మాట్లాడుతూ, వ్యక్తులుగా ప్రపంచస్థాయిలో రాణిస్తున్న తెలుగు వారు, సమూహంగా దేశంలోనే వెనుకబడి వుండటం విషాదకరమన్నారు. పుస్తకమహోత్సవ సంఘం అధ్యక్షులు కె.లక్ష్మయ్య మాట్లాడుతూ, సమాజం అభివృద్ధి చెందాలంటే పాఠశాల స్థాయిలో గ్రంథాలయాలను, విద్యార్థులలో పుస్తకాలు చదివే అలవాటునూ పెంచాలన్నారు. విశ్రాంత ఐఏఎస్ అధికారి ఎండీ ఇంతియాజ్ మాట్లాడుతూ, పుస్తకాలు మనుషులకు మంచి స్నేహితులన్నారు. పుస్తకమహోత్సవం సంఘం కార్యదర్శి టి.మనోహర నాయుడు, గౌరవాధ్యక్షులు బెల్లపు బాబ్జీ, సభ్యులు జేపీ పబ్లికేషన్స్ ప్రసాద్, నవసాహితీ రవి, ఎమెస్కో లక్ష్మి, కార్యకర్తలు జనవిజ్ఞాన వేదిక శ్రీనివాస్, గోళ్ల నారాయణరావు, ముంజులూరి కృష్ణకుమారి, బాలాంత్రపు ప్రసూన సభలో పాల్గొన్నారు. రతన్ టాటా ప్రతిభా వేదికపై బాలలకు నిర్వహించిన పోటీలలో విజేతలకు సర్టిఫికేట్లు, బహుమతులు అందజేశారు.

జీవితంలో హాస్యమనే వెలుతురుండాలి

విజయవాడ కల్చరల్ : జీవితంలో హాస్యం అనే కాంతి వున్నప్పుడు, విసుగులూ, విషాదాలు అనే మబ్బులు ముసురుకునే అవకాశం వుండదని ముంజులూరి కృష్ణకుమారి అన్నారు. 35వ విజయవాడ పుస్తక మహోత్సవం ఆఖరిరోజు ఆదివారం రామోజీరావు సాహిత్య వేదికపై మొదటి కార్యక్రమంలో జీఆర్‌కే - పోలవరపు సంస్కృతి సమితి వారు హాస్యరచయితల తాజా రచనల పఠనంతో హాస్యరథం సభకు ఆమె ప్రయోక్తగా వ్యవహరించారు. ఈ సభలో ఇంగ్లీషు మాట్లాడాలనే మోజుతో సమాజంలో జరుగుతున్న విచిత్రాలపై హాస్యంగా 'ఇంగ్లీషుతోనే ఎంతపనైనా?' అంటూ సశ్రీ తన కథనంలో వినిపించారు. సన్మానాల పేరుతో జరిగే సంఘటనలను 'సన్మాన వైరాగ్యం'తో రావెళ్ల శ్రీనివాసరావు హాస్యంగా వర్ణించారు. జీవితంలో పైకి రావాలంటే ఎలాంటి నిచ్చెనలు, ఎలా ఎక్కాలో 'పైకి ఎక్కాలేగాని...అన్నీ నిచ్చెనలే' అంటూ మన్నం సింధు మాధురి హాస్యంగా వివరించారు. అందరి భాషలో తప్పులు పట్టే తెలుగు మాస్టారికి బస్సు ప్రయాణంలో ఎదురైన సంఘటనలను మొలుగు కమలాకాంత్ 'సన్యాసిరావు బస్సు ప్రయాణం'లో వివరించారు. తాజాగా పదవీ విరమణ చేసిన వారి మనోభావాలు ఎలా వుంటాయో గోవిందరాజు మాధురి తన 'ఉద్యోగం విరమిస్తే అందరికీ లోకువే' అంటూ నవ్వుపుట్టేలా వివరించారు. కొచ్చెర్లకోట వెంకట సుబ్బారావు తన హాస్యకథనంలో హాస్యం చేయడంలో, ఆస్వాదించడంలో వున్న ప్రమాదాలను నవ్వుపుట్టేలా వివరించారు. సభలో పాల్గొన్న విశ్రాంత ఐఏఎస్ అధికారి ఎండీ ఇంతియాజ్ అహ్మద్ మాట్లాడుతూ హాస్యరచనలను, రచయితలను ప్రోత్సహించడం ఆనందదాయకమన్నారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	115,123, 134
చికెన్ విత్ స్కిన్	216
చికెన్ స్కిన్‌లెస్	226

నెక్ కోడిగుడ్ల ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 515



కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు : సీఐ

హనుమాన్‌జంక్షన్‌రూరల్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి) : కోడిపందేలు, నిర్వహిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ కేవీవీ సత్యనారాయణ హెచ్చరించారు. మండలంలోని అంపాపురం, బిళ్లనపల్లి, కె.సీతారాంపురం గ్రామాల్లో బరుల నిర్వహిస్తున్న ప్రాంతాలపై ఆదివారం దాడులు నిర్వహించారు. వీరవల్లి ఎస్సై శ్రీనివాస్ ఆధ్వర్యంలో అపాంపురం బరిలోని సామగ్రిని స్వాధీనం చేసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. జంక్షన్ ఎస్సై సురేష్, మూర్తిల ఆధ్వర్యంలో బరులను దున్నించి నిర్వాహకులకు నోటీసులు జారీ చేశారు.


అపాంపురం బరిలోని సామగ్రిని స్వాధీనం చేసుకుంటున్న పోలీసులు

విద్యుదాఘాతంతో ఒకరి మృతి

హనుమాన్‌జంక్షన్‌రూరల్, జనవరి 12(ఆంధ్రజ్యోతి) : గ్రామంలోని ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు చెప్పేందుకు బ్యానర్ ఏర్పాటు చేస్తూ కరెంటు షాక్ తగలడంతో వ్యక్తి మృతి చెందిన ఘటన ఆదివారం జరిగింది. బండారుగూడెంకు చెందిన మరీదు గోవిందులు (33) కరెంటు షాక్ తగిలి చికిత్స పొందుతూ మృతి చెందాడు. వీరవల్లి ఎస్సై శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలో బ్యానర్ ఏర్పాటు చేసే క్రమంలో 11కేవీ విద్యుత్ లైన్‌కు ఐరన్‌పోల్ తగలడంతో షాక్ కొట్టిందని వివరించారు. విద్యుత్‌ఘాతానికి గురైన గోవిందులును హుటాహుటిన పిన్నమనేని సిద్ధార్థ ఆసుపత్రికి తరలించారని, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారని తెలిపారు. మృతుని సోదరుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.


శాశ్వత సభ్యత్వాన్ని స్వీకరిస్తున్న మూల్పూరు వెంకటరత్నం

సంక్షేమాభివృద్ధి టీడీపీతోనే

● పార్టీ శాశ్వత సభ్యత్వం తీసుకున్న 89 ఏళ్ల మూల్పూరు వెంకటరత్నం

హనుమాన్‌జంక్షన్‌రూరల్, జనవరి 12(ఆంధ్రజ్యోతి) : పేదలకు సంక్షేమ పథకాలను అందించడానికి ఆద్యుడు ఎన్టీఆర్‌అని, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించగల నాయకుడు చంద్రబాబునాయుడని అందుకే టీడీపీతోనే సంక్షేమాభివృద్ధి సాధ్యమని మూల్పూరు వెంకటరత్నం అన్నారు. ఆరుగొలనుకు చెందిన వెంకటరత్నం రూ.లక్ష చెల్లించి టీడీపీ శాశ్వత సభ్యత్వాన్ని రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు చేతుల మీదుగా ఆదివారం అందుకున్నారు.



వాకర్స్ అసోసియేషన్ కార్యవర్గ ప్రమాణ స్వీకారం

ఉయ్యూరు, జనవరి 12 (ఆంధ్రజ్యోతి) : ఉయ్యూరు వాకర్స్ అసోసియేషన్ కార్యవర్గం ఆదివారం ప్రమాణ స్వీకారం చేసింది. ఏజీఅండ్‌ఎస్‌జీఎస్ కళాశాల ఆవరణలో ఆదివారం జరిగిన సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షుడుగా కోడె సాంబశివరావు, కార్యదర్శిగా టి చంటిబాబు, కోశాధికారిగా గోకా శ్రీనివాసరావు, సర్వీస్ కార్యదర్శిగా యెండూరి బాలాప్రసాద్ చేత అసోసియేషన్ జిల్లా గవర్నర్ సనకా సుబ్బారావు ప్రమాణస్వీకారం చేశారు. జోన్ చైర్‌పర్సన్ నెల్లి రాంబాబు, జిల్లా అసిస్టెంట్ డిప్యూటీ గవర్నర్ పొగిరి రాము, జిల్లా మెడికల్ సర్వీస్ చైర్‌పర్సన్ ఎస్ తిరుమలరావు, ఉయ్యూరు కమిషనర్ పాయసం వెంకటేశ్వరరావు, వినయ్ కుమార్, పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

తరిగొప్పల, తెన్నేరు మీదుగా విజయవాడకు ఆర్టీసీ సర్వీస్

గన్నవరం, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఆర్టీసీ డిపో నుంచి తరిగొప్పల, మారేడుమాక మీదుగా తెన్నేరు, గూడవల్లి, రామవరప్పాడు, విజయవాడ మార్కెట్ వరకూ సోమవారం నుంచి నూతన సర్వీసును ప్రారంభిస్తున్నట్లు డిపో మేనేజర్ పి.శివాజీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ బస్సు ప్రతి రోజు మళ్లీ మార్కెట్‌లో బయలుదేరి అదే గ్రామాల మీదుగా గన్నవరం చేరుతుందని ఆయా గ్రామాల ప్రయాణికులు ఈ సర్వీసును సద్వినియోగం చేసుకోవాలన్నారు.

వెలమ సంక్షేమాభివృద్ధికి కృషి

చైర్మన్ గణేష్‌కుమార్

హనుమాన్‌జంక్షన్‌రూరల్, జనవరి 12(ఆంధ్రజ్యోతి) : వెలమ కార్పొరేషన్ ద్వారా విద్య, సంక్షేమం అందిస్తూ అభివృద్ధికి కృషి చేస్తానని చైర్మన్ పి.వీ. గణేష్‌కుమార్ అన్నారు. హనుమాన్‌జంక్షన్ అభయాంజనేయ స్వామి ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు వేదాశీర్వాదం చేసి స్వామి శేషవస్త్రాన్ని, ప్రసాదాలను అందజేశారు. తదనంతరం కానుమోలు టీడీపీ నాయకుడు చింతల వెంకట శివఅప్పారావు గృహంలో బంధుమిత్రులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వేగిరెడ్డి పాపారావు, ఆర్నేపల్లి సూరిబాబు, వేగిరెడ్డి బాలాజీ పాల్గొన్నారు.

కోడిపందేలకు బరులు సిద్ధం

గన్నవరం, జనవరి 12 (ఆంధ్రజ్యోతి) : మండలంలో కోడి పందేలకు బరులు సిద్ధం చేశారు. సూరంపల్లి, చిన అవుటపల్లి, తెంపల్లి, మర్లపాలెం, చెంచుల కాలనీ, వీఎన్‌పురం కాలనీ, గోపవరపుగూడెంలో బరులు సిద్ధమయ్యాయి. మూడు రోజుల పాటు కోడి పందేలు జోరుగా సాగనున్నాయి. అధికార పార్టీ నేతల ఆధ్వర్యంలో బరులు నడుస్తున్నాయి. సోమవారం నుంచి లక్షలు చేతులు మారనున్నాయి. పోలీసులు పలు చోట్ల బరులు ధ్వంసం చేసి హెచ్చరికలు జారీ చేశారు.

సంప్రదాయానికి ప్రతీకలు రంగవల్లులు

ఎంపీ వల్లభనేని బాలశౌరి

కంకిపాడు, జనవరి 12 (ఆంధ్రజ్యోతి) : సంప్రదాయానికి ప్రతీకలు రంగవల్లులు అని ఎంపీ వల్లభనేని బాలశౌరి అన్నారు. కంకిపాడులో జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త ముప్పా రాజా ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళలకు ఆయన బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, జనసేన పార్టీ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు ఎడ్ల ప్రదర్శన, పూటి లాగుడు పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అదే విధంగా ముగ్గుల పోటీల్లో గెలు పొందిన విజేతలకు ఆయన బహుమతులు అందజేశారు. ఈ పోటీల్లో న్యాయనిర్ణేతలుగా సీహెచ్‌సీ చైర్మన్ బోయిన రోహిణి కుమారి, టీడీపీ తెలుగు మహిళ జిల్లా కార్యదర్శి మేడసాని రత్నకుమారి, మేదంద్రావు అనురాధ, ముప్పా లక్ష్మీ, రాధిక తదితరులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు బోయిన నాగరాజు, సుంకర శివ, మేదంద్రావు సతీష్, శనగల సుధీర్, కస్తూరి చేతన్ ఝాన్సీరామ్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

●మండలంలోని కంకిపాడు, ఉప్పలూరు గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. కంకిపాడులో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విజేతలకు టీడీపీ సీనియర్ నాయకులు తుమ్మలపల్లి హరికృష్ణ బహుమతులు అందజేశారు. ఉప్పలూరులో నిర్వహించిన ముగ్గుల పోటీలను ఆ పార్టీ జిల్లా కార్యదర్శి అన్నే ధనయ్య, చలసాని రాధాకృష్ణమూర్తి పాల్గొని పర్యవేక్షించారు.


వంశీరాయల్ సిటీలో జరిగిన సంక్రాంతి సంబరాల్లో మాజీ ఎమ్మెల్సీ వైవీబీ రాజేంద్రప్రసాద్,

సంక్రాంతి సంతోషంగా జరుపుకోవాలి

ఉయ్యూరు: తెలుగింటి సంప్రదాయాలకు ప్రతీకైన సంక్రాంతి పండుగను ప్రజలు సంతోషంగా జరుపుకోవాలని మాజీ ఎమ్మెల్సీ వైవీబీ రాజేంద్ర ప్రసాద్ అన్నారు. వంశీరాయల్ సిటీలో సుధీర్‌టింబర్ డిపో ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఉల్లాసంగా గడిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, సంప్రదాయాలు ఉట్టిపడే విధంగా సుధీర్, వంశీ గ్రూప్ యాజమాన్యం సంక్రాంతి సంబరాలు జరపడం సంతోషకరమన్నారు. నూకల శేషగిరిరావు, సాంబశివరావు, వంశీ, చిందా కుటుంబ రాజు పాల్గొన్నారు.


ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎంపీ వల్లభనేని బాలశౌరి, ముప్పా రాజా

●అంగన్వాడీ కేంద్రాల్లో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ బేబీ సరోజిని చిన్నారులకు భోగిపళ్లపోసి సంక్రాంతి విశిష్టత వివరించారు. చిన్నారుల తల్లులు, కిషోర బాలికలు, అంగన్వాడీ కార్యకర్తలు పార్వతి, స్వర్ణలత, నాగసులోచన పాల్గొన్నారు.


అంపాపురంలో బహుమతులు అందజేస్తున్న తెలుగు మహిళా నేత మూల్పూరి సాయి కళ్యాణి

హనుమాన్‌జంక్షన్‌రూరల్ : తెలుగులోగిళ్లలో వాకిళ్ల ముందు తీర్చిదిద్దే ముగ్గులు మహిళల్లోని నైపుణ్యాన్ని ప్రతిబింబిస్తాయని తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయికళ్యాణి అన్నారు. అంపాపురంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విజేతలకు నియోజకవర్గ అధ్యక్షురాలు మేడేపల్లి రమతో కలిసి ఆదివారం బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షుడు సుంకర రాజా, టీడీపీ కార్యదర్శి వెంకటేశ్వరరావు, అన్నే శ్రీనివాసరావు, బాబి, నాగరాజు, రేవంత్ పాల్గొన్నారు.

గన్నవరం : సంక్రాంతి అంటే సంస్కృతి సంప్రదాయాలకు నిదర్శనమని టీడీపీ మండల అధ్యక్షుడు జాస్తి వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక మల్లికార్జున హైస్కూల్‌లో సంక్రాంతి సంబరాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఏఎస్పీ ఎన్‌బీ మురళీ, ప్రిన్సిపాల్ దాసరి మాధవిలత, దేవినేని సులోచన, బుస్సే నాగప్రసాద్ కెఎస్ జగదీశ్వరరావు, మడుపల్లి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రసాదంపాడు : మన సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక రంగవల్లులు అని రామవరప్పాడు మాజీ ఉప సర్పంచ్ కొల్లా ఆనంద్ అన్నారు. ఆదివారం రామవరప్పాడు ఫ్లైఓవర్ సమీపంలో మిఠాయి చిరుతిండి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఉమ్మడి కృష్ణాజిల్లాతో పాటు నల్గొండ, గుంటూరు జిల్లాల నుంచి మహిళలు ఉత్సాహంగా ముగ్గుల పోటీల్లో పాల్గొన్నారు. విజేతలకు నగదు బహుమతులు అందజేశారు. నాయకులు మున్నంగి సత్యనారాయణ, కొంగన రవి, కళ్లేపల్లి సాయి రామారాజు, నబిగాని కొండ పాల్గొన్నారు.


గన్నవరంలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న టీడీపీ నేత జాస్తి వెంకటేశ్వరరావు


రామవరప్పాడులో విజేతలకు బహుమతులు అందజేస్తున్న కొల్లా ఆనంద్, కొంగన రవి


యనమలకుదురు వంతెనను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బోడె ప్రసాద్

అభివృద్ధి చేసి చూపిస్తాం

వంతెన ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే బోడె ప్రసాద్

పెనమలూరు, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని విధంగా కోట్ల రూపాయలతో చేస్తున్న అభివృద్ధిని వైసీపీ నాయకులు చూడొచ్చని స్థానిక ఎమ్మెల్యే బోడె ప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం పెనమలూరు, తాడిగడప మునిసిపాలిటీల్లో జరిగిన అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాల సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎప్పటి నుంచో స్థానికులు ఎదురు చూస్తున్న యనమలకుదురు వంతెనతో పాటు ఇందిరా నగర్ రోడ్డు, మహదేవపురం కాలనీ సమీపంలోని ఎనభై అడుగుల రోడ్డు, పోరంకి శ్రీనివానగర్ రోడ్డును ఆయన ప్రారంభించి మాట్లాడారు. తన హయాంలో నియోజకవర్గంలో ముఖ్యంగా అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి పెట్టామని, ఎంత ఖర్చయినా రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం పూర్తయే దాకా విశ్రమించబోనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కూటమి నేతలు పాల్గొన్నారు.

పశుపోషణ చేపట్టాలి

ఉయ్యూరు, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): పశుపోషణకు ప్రభుత్వం అమలు చేస్తున్న మినీ గోకులం పథకం సద్వినియోగం చేసుకుని పాడిపరిశ్రమ అభివృద్ధికి పాటుపడాలని ఎంపీడీఓ శేషగిరిరావు అన్నారు. ఆకునూరు, చినఓగిరాలలో మిని గోకులం షెడ్లను ఆదివారం ఆయన ప్రారంభించారు.




ప్రసంగిస్తున్న రెవ.ఫాదర్ ఇన్నబాబు

ఘనంగా ముగిసిన నవదిన ప్రార్థనలు

ఉంగుటూరు, జనవరి 12 (ఆంధ్రజ్యోతి) : క్రీస్తును అనుసరించడంలో దైవసేవకుడు బ్రదర్ జోసఫ్ తంబి అందరికీ ఆదర్శమని కామారెడ్డి, ఆరోగ్యనగర్ విచారణ గురువులు రెవ.ఫాదర్ పొలమరశెట్టి ఇన్నబాబు అన్నారు. తంబి తిరునాళ్ల సందర్భంగా పెదఅవుటపల్లిలోని తంబి పుణ్యక్షేత్ర ప్రాంగణంలో జరుగుతున్న నవదిన ప్రార్థనలు ఆదివారం ఘనంగా ముగిశాయి, చివరిరోజు ప్రార్థనల్లో ప్రధానయాజకులుగా పాల్గొన్న ఫాదర్ ఇన్నబాబు తొలుత జపమాల ప్రార్థన, దివ్యబలిపూజ సమర్పించి క్రీస్తుని అనుసరించుటలో తంబి సుమాతృక అనే అంశంపై ప్రసంగించారు. ఏ ఒక్కరికీ చిన్న సహాయం చేసినా నాకు చేసినట్లే అని క్రీస్తు పలికిన పలుకుల సారాంశాన్ని గ్రహించి అనునిత్యం క్రీస్తు సేవలో, ప్రేమలో జీవించిన గొప్ప త్యాగమయి తంబి అని ప్రశంసించారు. పూజానంతరం తంబి పుణ్యక్షేత్రం రెక్టర్ రెవ.ఫాదర్ పాలడుగు జోసఫ్ ప్రధాన గురువులకు కృతజ్ఞతలు తెలిపి, సన్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో విచారణగురువులు ఫాదర్ గోపు అబిలాష్, గోపు ప్రవీణ్‌కుమార్, సహాయక గురువులు, మరియదళం సభ్యులు పాల్గొన్నారు.

జూదాలు వద్దు - సంప్రదాయ క్రీడలే ముద్దు

ఉంగుటూరు, జనవరి 12 (ఆంధ్రజ్యోతి) : ఉంగుటూరు పోలీస్‌స్టేషన్ల పరిధిలోగల కొయ్యగూరపాడు, ఉంగుటూరు, గ్రామాల్లో సంక్రాంతి సందర్భంగా కోడిపందేలకు బరులు ఏర్పాటు చేస్తున్నారనే సమాచారంతో ఆదివారం సిబ్బందితో కలిసి ఆ ప్రదేశాలకు చేరుకున్న ఎస్సై యు.గోవిందు అక్కడ చదునుచేసిన బరులను ట్రాక్టర్లతో దున్నించి, టెంట్లను పీకివేయించి కోడిపందేల నిర్వాహకులకు నోటీసులు ఇచ్చారు. ● తెలుగువారి సంస్కృతీసంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన సంక్రాంతి పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవాలని ఉంగుటూరు ఎస్సై యు.గోవిందు అన్నారు. ఆదివారం ఉంగుటూరు సర్పంచ్ కాటూరి వరప్రసాద్ ఆధ్వర్యంలో గన్నవరం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు అమర్తల సోమేశ్వరరావు సహకారంతో మహిళలకు రంగవల్లుల (ముగ్గుల)పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు పి.లక్ష్మణరావు, కె.శేఖర్, శ్రీనివాసరావు, జి.నాగేశ్వరరావు, రహీం తదితరులు పాల్గొన్నారు.


కొయ్యగూరపాడులో కోడిపందేల బరిని ట్రాక్టర్‌తో దున్నిస్తున్న ఎస్సై గోవిందు

యువతకు స్ఫూర్తి స్వామి వివేకానంద

హనుమాన్‌జంక్షన్‌రూరల్, జనవరి 12(ఆంధ్రజ్యోతి) : గమ్యం చేరేవరకూ విశ్రమించకండి.. అన్న స్వామి వివేకానంద ప్రేరణాత్మక పిలుపు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని మానవత రాష్ట్ర మారుబోయిన కోటేశ్వరరావు, కార్యవాహక్ ఎదురువాడ శ్రీనివాసరావు వేర్వేరు కార్యక్రమాల్లో అన్నారు. హనుమాన్ జంక్షన్ మానవత కార్యాలయంలో, సమరసత నిలయంలో స్వామి వివేకానంద జయంతి ఆదివారం ఘనంగా నిర్వహించారు. మానవత కార్యాలయంలో అధ్యక్షుడు గూడపాటి జయరామచంద్రరావు, పాటోలు గణేష్, జన్యావుల సత్యనారాయణ, వడ్డి రాజేశ్వరరావు, వేగిరెడ్డి సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు. సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ధర్మ ప్రచారక్ యడవల్లి పాండురంగారావు, వడ్డిల్లి లక్ష్మీ పాల్గొన్నారు.



పొట్టిపాడు వద్ద పోలీసుల స్పెషల్‌డ్రైవ్

ఉంగుటూరు, జనవరి 12 (ఆంధ్రజ్యోతి) : వివిధ పనుల నిమిత్తం నిత్యం రోడ్లపై రాకపోకలు సాగించే వాహనచోదకులు రోడ్డు భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని ఆత్కూరు ఎస్సై చావా సురేష్ సూచించారు. రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా ఆదివారం మండలంలోని పొట్టిపాడు టోల్‌గేట్ వద్ద సిబ్బందితో కలిసి ఆయన స్పెషల్‌డ్రైవ్ నిర్వహించారు.

గన్నవరం : యువత జూదాలకు దూరంగా ఉండాలని ఆత్కూరు ఎస్సై సురేష్ అన్నారు. మండలంలోని చిన అవుటపల్లి, తెంపల్లి గ్రామాల్లో సంక్రాంతిని పురస్కరించుకుని కోడిపందేల నిర్వాహకులకు నోటీసులను ఆదివారం ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, జూదాలకు పాల్పడటం చట్టరీత్యా నేరమని, ఇప్పటికే 60 మందిని గుర్తించి రెవెన్యూ అధికారుల వద్ద హాజరు పరిచి బైండవర్ చేశామన్నారు.


వాహనదారులకు జరిమానాలు విధిస్తున్న ఎస్సై


వీకేఆర్ కళాశాల అధ్యాపకులతో పూర్వ విద్యార్థులు

ఆనందోత్సాహాల మధ్య పూర్వ విద్యార్థుల సమ్మేళనం

గన్నవరం, జనవరి 12 (ఆంధ్రజ్యోతి) : గన్నవరం విమానాశ్రయం ఎదురుగా ఉన్న వేములపల్లి కోదండ రామయ్య(వీకేఆర్) కళాశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం పండుగ వాతావరణంలా ఆదివారం జరిగింది. కళాశాలలో 1969 నుంచి ఇప్పటి వరకూ చదువుతున్న విద్యార్థులంతా బ్యాచ్‌లు వారీగా కలుసుకుని ముచ్చటించుకున్నారు. తొలుత కళాశాల వ్యవస్థాపకులు వేములపల్లి కోదండరామయ్య, లక్ష్మీ అన్నపూర్ణమ్మ దంపతులతో పాటు తొలి ప్రిన్సిపాల్ తాతినేని శ్రీనివాసరావు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ అధ్యాపకులు మద్దుకూరి విజయ్‌కుమార్ కళాశాల వైభవాన్ని వివరించారు. పూర్వ విద్యార్థుల కమిటీ అధ్యక్ష, కార్యదర్శి ఎంవీఎల్ ప్రసాద్, ఎన్‌బీ మురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన సమ్మేళనంలో కమిటీ అధ్యక్షులు ఎం.వెంకట్, కార్యదర్శి ప్రసాద్, రిటైర్డ్ అధ్యాపకులు సీతారామచంద్రస్వామి, గాంధీబాబు, ప్రిన్సిపాల్ డి.శ్రీనివాసరావు, కోశాధికారి రాంబాబు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్‌జంక్షన్‌రూరల్ : పిల్లలు సెల్‌ఫోన్, ట్యాబ్ లాంటి వాటిని విరివిగా ఉపయోగించడంతో ఆట పాటలకు దూరమయ్యారని, వీలైనంత వరకూ వాటికి దూరంగా ఉంచాలని ప్రిన్సిపాల్ నందిగం రవికుమార్ సూచించారు. వీరవల్లి వాణీ విద్యానికేతన్ ఆవరణలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆనందోత్సాహాల మధ్య ఉల్లాసకర వాతావరణంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతలుగా ఎంపీపీ స్కూల్ హెచ్ఎం మోర్ల ఉషారాణి, న్యాయ వాది సుదేష్ణచౌదరి వ్యవహరించారు. పూర్వ విద్యార్థులను ఒకే వేదికపై తీసుకు రావడంలో కృషి చేసిన శ్రీధర్, వెంకటేశ్వరరావు, ఉపేంద్రను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అమృతపల్లి సూర్య నారాయణ, కోడెబోయిన బాబి, శ్రీనివాసరావు, మండాది రవీంద్ర, ఆత్కూరి బాలాజీ, కోనేరు కోటేశ్వరరావు పాల్గొన్నారు.


గురువులను సత్కరిస్తున్న పూర్వ విద్యార్థులు

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కోసం సంప్రదించాల్సిన నెంబర్లు
✆ 99854 09240, 99854 11733, 99854 09286

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావాల్సిన వారు ఈ కింది నెంబర్లను సంప్రదించగలరు
✆ సర్క్యులేషన్ మేనేజర్ 9985411604,
డీజీఎం : 9885821929, జీఎం : 99854 11234

ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

FLAT FOR SALE

» తాడేపల్లిలో కొత్తగా కన్‌స్ట్రక్షన్ చేయబడ్డ 4 BHK ఫ్లాట్ (4300 Sft) 2nd ఫ్లోర్‌లో, పడమర ఫేస్, 2 కార్ల పార్కింగ్ సౌకర్యంతో అమ్మకమునకు కలదు. ✆ 92464 95388
AJB- 438

PLOT FOR SALE

» విజయవాడ - హైదరాబాద్, నేషనల్‌హైవే నందు, హైవేకు కేవలం 1 కి.మీ., దూరంలో కంచికచర్ల మం. పేరుకలపాడు గ్రామం వద్ద, తూర్పు ముఖం గల 300 చ.గజాల ఇంటి స్థలం, 100శాతం పూర్తి వాస్తుతో గజం కేవలం రూ. 7,500/- మాత్రమే. వివరాలకు సంప్ర: కృష్ణమూర్తి: 91779 63096. బాబురావు: 94927 27611
AJB- 225608

» బెస్ట్ ఇన్వెస్ట్‌మెంట్ ! మీ పెట్టుబడికి ఇదే సరైన సమయం ! రాజధాని అమరావతి కృష్ణా నదీ పరివాహక ప్రాంతంలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న తాడికొండ క్రాస్ రోడ్స్ దగ్గర పొన్నెకల్లు నందు 40 ఎకరాల APCRDA అప్రూవ్డ్ గేటెడ్ కమ్యూనిటీ వెంచర్ నందు ప్రీమియర్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్ సౌకర్యంతో కలవు. సంప్ర॥ 95736 25599.
AJG-357

WANTED

» LIC ఏజెంట్స్, బ్రోకర్స్, రియల్ ఎస్టేట్స్, ఉద్యోగులు ఎవరైనా మాకు రోజూ 1 గంట పని చేసే పార్ట్ టైమ్ ఏజెంట్స్ కావలెను. నెలకు మంచి ఆదాయం. సంప్ర. సెల్: 9848356777, 9347090425
AJB-225607

» విజయవాడ మెట్రోపాలిటన్ హోటల్ వారికి స్టాఫ్ కావలెను. ఎలక్ట్రీషియన్, సివిల్ సూపర్‌వైజర్/ఇంజనీర్, ప్లంబర్, చైనీస్ చెఫ్, హౌస్ కీపింగ్ బాయ్స్, సెక్యూరిటీ గార్డు, ఆకర్షణీయమైన జీతం. సంప్ర: ✆ 72888 85598
AJB- 1227

» విజయవాడ మొగల్‌రాజపురం నందు ఇంటి పని, వంటపని 12 గం.లు చేయగల హిందూ M/F మ్యారీడ్ / అన్ మ్యారీడ్ వర్కర్స్ కావలెను. మరియు 24 గం.లు వర్క్ చేయటకు Female కావలెను మరియు డ్రైవర్, సూపర్‌వైజర్ M/F కావలెను. సంప్ర. సెల్: 8341715255, 9390259994
AJB - 225691

★ వరంగల్‌లో హాస్టల్‌లో వంట చేయుటకు భార్యాభర్తలు కావలెను. వసతి కల్పించబడును. సం॥ ప్ర॥ 8074465703, 9849038142
AJW-14294

ఇల్లు అమ్మకము

» ప్రసాదంపాడులో 56 చ.గ. స్థలములో G+2 బిల్డింగ్, గ్రౌండ్ ఫ్లోర్‌లో 3 షాపులు, 28000/- అద్దె వచ్చు బిల్డింగ్ అమ్మకమునకు కలదు. రేటు : 55 లక్షలు. సెల్ : 76720 94576
AJB - 115

» 85000/- అద్దె వచ్చు బిల్డింగ్ G+3 + PENT HOUSE E/F ప్రసాదంపాడులో అమ్మకమునకు కలదు. రేటు : 3.25 Cr. సంప్ర. సెల్ : 76720 94576
AJB - 114

» విజయవాడ, రాయనపాడు కల్పతరువు ఉడా వెంచర్ నందు గ్రౌండ్ ఫ్లోర్ మరియు ఫస్ట్ ఫ్లోర్ 200 గ॥ల ఈస్ట్ ఫేసింగ్ ఇల్లు అమ్మకానికి కలదు. సంప్ర॥ 94410 77354.
AJG-204078

TO-LET

» కృష్ణలంక, గుండుకోటయ్య వీధి, SBI రోడ్‌లో పూర్తి ఫర్నిచర్‌తో A/C రూమ్స్, GFలో 4 రూమ్స్ ఆఫీసులకు, గోడౌన్‌కు, ఫ్యామిలీస్‌కు నెలవారి అద్దెకు. సంప్ర: 83099 04493
AJB- 787

బిల్డింగ్ అమ్మకము

» Commercial Building for sale : విజయవాడ సిటీ, పటమట ఏరియాలో, మీ సేవ ఎదురు పడమర ఫేసింగ్ చ.గ. 165లు గల కమర్షియల్ కాంప్లెక్స్, 2 ఫ్లోర్స్ అమ్మబడును. సంప్ర॥ 98669 06657
AJG-1229

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం
GST 5%
REAL ESTATE | SITUATION VACANT | TO LET | AUTOMOTIVE | COMPUTERS | HEALTH CARE | EDUCATION | ENTERTAINMENT
రూ॥ 290/-
కలర్ 30% EXTRA
1 టౌన్ : 99854 09286, పటమట : 99854 11868,
ఎం.జి.రోడ్, గొల్లపూడి : 99854 85777
మధురానగర్, ఎస్.ఎన్.పురం, గాంధీనగర్ : 99854 11733,
గన్నవరం, కంకిపాడు : 99854 11733, 99854 09240

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్‌బర్డ్	115, 123, 134
చికెన్ విత్ స్కిన్	216
చికెన్ స్కిన్‌లెస్	226

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 515

కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పొన్నూరు రామకృష్ణ

గుడివాడ, జనవరి 12(ఆంధ్రజ్యోతి): ది గుడివాడ కెమి స్ట్ అండ్ డ్రగ్గిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా పొన్నూరు రామకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. ఆదివారం కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో అసోసియేషన్ అత్యవసర కార్యవర్గ సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నూతన కార్య వర్గం ఎన్నిక నిర్వహించారు. ఉపాధ్యక్షుడిగా గాదం ఆదినారాయణ, ప్రధాన కార్యద ర్శిగా పెరుమాళ్ల వెంకటేశ్వరరావు(గుప్తా), కోశాధికారిగా దివి రమేష్, అడ్వైజరీ కమిటీ సభ్యులుగా విజయకు మార్, దివి శివరాం, గుం టూరు రామకృష్ణ, గుంటూరు శ్యామ్‌ను ఎన్నుకున్నారు.



పామర్రులో జనసేన నిర్వహించిన పోటీల్లో ముగ్గులు వేస్తున్న మహిళలు



మాట్లాడుతున్న ఎంపీ బాలశౌరి, వేదికపైన జనసేన జిల్లా అధ్యక్షుడు బండ్రెడ్డి రామకృష్ణ, బండి రామకృష్ణ



చినముత్తేవిలో ముగ్గులు తిలకిస్తున్న ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా



బొమ్ములూరులో సంక్రాంతి సంబరాల్లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

సంస్కృతికి ప్రతీక రంగవల్లులు

● సృజనాత్మకత వెలికితీతకు ముగ్గుల పోటీలు దోహదం: ఎంపీ వల్లభనేని బాలశౌరి

పామర్రు, జనవరి 12(ఆంధ్రజ్యోతి): భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు రంగవల్లులు ప్రతీకలని, మహిళల్లో సృజన్మాతకతను వెలికి తీసేందుకు ముగ్గుల పోటీలు దోహదపడతాయని ఎంపీ వల్లభనేని బాలశౌరి అన్నారు. జనసేన పార్టీ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా బీఎస్ రెడ్డి ఫంక్షన్ హాల్ ప్రాంగణంలో ఆదివారం నిర్వహించిన ముత్యాల ముగ్గుల పోటీలకు ముఖ్య అతిథులుగా ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా దంపతులు విచ్చేశారు. ముగ్గులతో సంక్రాంతి శోభ వచ్చిందని ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా అన్నారు. పోటీలను జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి తాడిశెట్టి నరేష్‌తో కలిసి ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పరింగిశెట్టి కీర్తన ప్రారంభించారు. వేదికపై ఎమ్మెల్యే దంపతులను నిర్వాహకులు సత్కరించారు. ప్రథమ బహామతిగా రూ.10 వేలు, ద్వితీయ రూ.7 వేలు, తృతీయ రూ.4 వేలు అందజేశారు. మరో ఇద్దరు మహిళలకు కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. జనసేన జిల్లా అధ్యక్షుడు బండ్రెడ్డి రామకృష్ణ, మచిలీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రామకృష్ణ పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలతో సంప్రదాయాల పరిరక్షణ

కూచిపూడి: సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబాలుగా రంగవల్లులు నిలుస్తాయని, ముగ్గుల పోటీలతో మన సంప్రదాయాలు పరిరక్షించబడతాయని ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా పేర్కొన్నారు. చినముత్తేవిలో నిర్వహించిన రంగవల్లుల పోటీ ల బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. విజేతలుగా నిలిచిన మహిళలకు బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతి పోతుల అనన్య, ద్వితీయ బహుమతి మమత, తృతీయ బహుమతి లక్ష్మీదుర్గ సాధించారు. టీడీపీ మండల అధ్యక్షుడు లింగమనేని రామలింగేశ్వరరావు, సర్పంచ్ కొమ్ము సౌధామణి, గారపాటి వెంకటేశ్వరరావు, వీరంకి తులసీదాసు పాల్గొన్నారు.

పెంజంద్రలో ముగ్గుల పోటీలు

గుడ్లవల్లేరు: పెంజంద్రలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులను మాజీ సర్పంచ్ బొప్పన శివప్రసాద్, అడుసుమిల్లి కృష్ణమూర్తి సమకూర్చారు. న్యాయనిర్ణేతలుగా బొప్పన రాణి, అడుసుమిల్లి రాజరాజేశ్వరి వ్యవహరించారు.

బహుమతి ప్రదానోత్సవం

నందివాడ: పోలుకొండలో ఎంపీటీసీ మాజీ సభ్యుడు ఉప్పల వెంకటేశ్వరరావు, తన సోదరులతో కలిసి తల్లిదండ్రుల పేరిట రంగవల్లుల పోటీలను నిర్వహించారు. 40 మంది పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము విచ్చేశారు. మొదటి బహుమతి మున్నంగి ఈశ్వరికి రూ.7 వేలు, రెండవ బహుమతి మాచేపల్లి కౌసల్యకు రూ.5 వేలు, మూడవ బహుమతి సరిపల్లి మేరీకి రూ.3 వేలను ఎమ్మెల్యే అందజేశారు. టీడీపీ మండల అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, మండల నీటి సంఘం అధ్యక్షులు బొమ్మనబోయిన ఏసుబాబు, సర్పంచ్ మానేపల్లి ఝాన్సీకుమారి పాల్గొన్నారు.

సంక్రాంతి.. తెలుగువారికి ఓ మహోత్సవం

● ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

గుడివాడ రూరల్: సంక్రాంతి పండుగను తెలుగువారంతా ఓ మహోత్సవంలా జరుపుకొంటామని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. బొమ్ములూరు టిడ్కో కాలనీలో టీడీపీ మండల అధ్యక్షుడు వాసే మురళి ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ముగ్గుల పోటీలు, కూచిపూడి నృత్య, కోలాట ప్రదర్శనలు నిర్వహించారు. ముగ్గుల పోటీలను వాసవి వనిత విదర్భపురి మహిళలు (సభ్యులు) పర్యవేక్షించారు. ముగ్గుల పోటీల్లో 100మంది పాల్గొన్నారు. విజేతలకు ఎమ్మెల్యే బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, కర్రే వెంకట గిరి, లింగం ప్రసాద్, జోజిబాబు, అశోక్, చిన్ని, వాసవి వనిత విదర్భపురి సభ్యులు పాల్గొన్నారు.



గుంతల రోడ్లు బాగుచేస్తాం

● ఎంపీ వల్లభనేని బాలశౌరి

పెదపారుపూడి, జనవరి 12(ఆంధ్రజ్యోతి): గత వైసీపీ ప్రభుత్వం పట్టించుకోకుండా వదిలేసిన గుంతల రోడ్లను కూటమి ప్రభుత్వం బాగు చేస్తుందని ఎంపీ వల్లభనేని బాలశౌరి తెలిపారు. ఆదివారం వెంట్రప్రగడ గ్రామంలో నాయకులతో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అందరికీ అందేలా చూడాలని సూచించారు. వెంట్రప్రగడ గ్రామస్థులు గుడివాడ నుంచి విజయవాడ వెళ్లే రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఎంపీని కోరారు.

గంగానమ్మకు ప్రత్యేక పూజలు

వెంట్రప్రగడ గ్రామ నివాసి పోనుకోటి సత్యనారాయణ, వారి కుమారులు సంక్రాంతి సందర్భంగా గ్రామదేవత గంగానమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. పూజల్లో ఎంపీ వల్లభనేని బాలశౌరి పాల్గొన్నారు. తహసీల్దార్ వై.రంగారావు, టీడీపీ సీనియర్ నాయకులు సూరపనేని సత్యనారాయణ, మండల అధ్యక్షులు చలసాని రమేష్ చౌదరి (చంటి), కూచిపూడి సుబ్బయ్య పాల్గొన్నారు.



కొప్పుల వెలమ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

గెలుపునకు సహకరించిన వారందరికీ రుణపడి ఉంటా

● ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

గుడివాడ, జనవరి 12(ఆంధ్రజ్యోతి): సార్వత్రిక ఎన్నికల్లో తన గెలుపునకు కృషి చేసి, సహకరించిన వారందరికీ రుణపడి ఉంటానని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. ఆదివారం శ్రీరాంపురంలోని కొప్పులవెలమ సంక్షేమ సంఘ భవన్‌లో సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్-2025ను ఆయన ఆవిష్కరించారు. కొప్పుల వెలమ సంఘానికి రుణపడి ఉంటానని, వారు చేపట్టే కార్యక్రమాల్లో చేదోడు వాదోడుగా ఉంటానని ఆయన హామీ యిచ్చారు. కూటమి ప్రభుత్వంలో కొప్పుల వెలమలకు మరెన్నో ఉన్నత పదవులు రావాలని, విద్యాభ్యాసానికి విదేశాలకు వెళ్లే సంఘ పిల్లలకు కార్పొరేషన్ తరఫున సహకారం అందజేస్తానని, వెనుకబడిన సంఘీయులకు ఉపకార వేతనాలు అందజేస్తామని కొప్పుల వెలమ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ గణేష్‌కుమార్ పేర్కొన్నారు. ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఉపాధ్యక్షుడు యలవర్తి శ్రీనివాసరావు, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, వెలమ ఫౌండేషన్ చైర్మన్ ఎం.వి.ఆర్. మూర్తి, యడ్ల సత్యనారాయణ పాల్గొన్నారు.



చినముత్తేవిలో గురువులను సత్కరిస్తున్న పూర్వ విద్యార్థులు

అపూర్వ సమ్మేళనం

కూచిపూడి, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): చినముత్తేవి జడ్పీ పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమేళనం ఆదివారం ఆనందోత్సాహాల నడుమ ఘనంగా జరిగింది. 1981-82 విద్యాసంవత్సరంలో పదో తరగతి విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులకు చినముత్తేవి జడ్పీ పాఠశాల వేదిక అయింది. అలనాటి మధుర జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఆటపాటలతో విద్యార్థులు సందడి చేశారు. అప్పుడు చదువు చెప్పిన నాగనబోయిన అంజయ్య, సైన్స్ ఉపాధ్యాయుడు కృష్ణారావును సత్కరించారు. పోతుల చిట్టిబాబు, రావూరి బసవపున్నయ్య, బెల్లంకొండ వెంకటేశ్వరరావు, తాటిపర్తి ముక్తేశ్వరరావు పాల్గొన్నారు.

కౌతవరం హైస్కూల్‌లో..

గుడ్లవల్లేరు: కౌతవరం కానూరి దామోదరయ్య జిల్లా పరిషత్ హైస్కూల్ 1998-99 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఆడి, పాడి ఉల్లాసంగా పూర్వవిద్యార్థుల కార్యక్రమాన్ని నిర్వహించారు.

పేకాట ఆడుతున్న 21 మంది అరెస్టు

● రూ.34,200 స్వాధీనం

పెదపారుపూడి, జనవరి 12(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలో రెండు చోట్ల పేకాట ఆడుతున్న వారిపై ఎస్ఐ ప్రవీణ్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు దాడి చేశారు. పేకాట ఆడుతున్న 21 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.34,200 నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.



గరికపర్రులో కోడిపందేల బరి



కుమ్మమూరు బరిలో ప్రముఖులు కూర్చునేందుకు వేసిన ప్రత్యేక కుర్చీలు



వలివర్తిపాడులో బరి కోసం వేసిన టెంట్లు తొలగిస్తున్న సీఐ, ఎస్సై

అధికార పార్టీ నేతల ఆధ్వర్యంలో.. నాలుగు బరులు

తోట్లవల్లూరు, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి సంబరాల్లో భాగంగా అధికారపార్టీ నేతల ఆధ్వర్యంలో తోట్లవల్లూరు, వల్లూరుపాలెం, గరికపర్రు, కుమ్మమూరు గ్రామాల్లో కోడి పందేల బరులను ఏర్పాటు చేశారు. బరులను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. కుమ్మమూరు బరిలో ప్రముఖులు కూర్చుని పందేలను తిలకించేందుకు ఖరీదైన ప్రత్యేక కుర్చీలను ఏర్పాటు చేశారు. ఇక్కడ ఆదివారమే పందేలు ప్రారంభమయ్యాయి.

జూదాలు వద్దు..సంప్రదాయ క్రీడలు ముద్దు: సీఐ శ్రీనివాస్

గుడివాడ: జూదాల జోలికి వెళ్లకుండా సంప్రదాయ క్రీడలతో సంక్రాంతి పండుగను సంతోషం గా జరుపుకోవాలని వన్‌టౌన్ సీఐ కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో విలేకరులతో ఆయన మాట్లాడారు. ప్రజలు తాడులాగుడు, ముగ్గుల పోటీలు, ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు వంటి సంప్రదాయ క్రీడా పోటీలను నిర్వహించుకోవాలని సూచించారు. కూలి పనులకెళ్లి సంపాదించిన డబ్బులను కోడిపందేలు, జూదాలు ఆడి పోగొట్టుకుంటే పండుగ తరువాత కుటుంబమంతా పస్తుండాల్సిన దుస్థితి దాపురిస్తుందని ఆయన హితవు పలికారు.

బరి తొలగింపు

గుడివాడ రూరల్: గ్రామాల్లో కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ సోమేశ్వరరావు హెచ్చరించారు. ఆదివారం వలివర్తిపాడులోని గౌతమ్ స్కూల్ వెనుక ఉన్న బొమ్ములూరులో టిడ్కో కాలనీ వెనుక కోడిపందేల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన టెంట్లను పోలీసులు తొలగించారు. పేకాట, కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గృహ సముదాయాల వద్ద చిన్న చిన్నవి కూడా అనుమతించేది లేదని ఆయన స్పష్టం చేశారు. ఎస్సై చంటిబాబు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

ఆదర్శప్రాయుడు స్వామి వివేకానంద

గుడ్లవల్లేరు, జనవరి 12(ఆంధ్రజ్యోతి): ప్రపంచానికే ఆదర్శప్రాయుడైన స్వామి వివేకానందను, గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించిన డాక్టర్ బండారు శ్యామ్‌కుమార్‌ను ఆదర్శంగా తీసుకుని గ్రామాభివృద్ధిలో యువత భాగస్వాములవ్వాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. భాగ్యవిధాత చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డాక్టర్ బండారు శ్యామ్‌కుమార్ నిర్వహణలో ఆదివారం వివేకానంద జయంతి, యువజనోత్సవాలను నిర్వహించారు. ముఖ్య అతిథులుగా డాక్టర్ పైడి సాయినాథ్(ఆస్ట్రేలియా), డాక్టర్ జి.విజయ శ్రీనివాస్(హైదరాబాద్) పాల్గొన్నారు. గ్రామాన్ని పర్యటించి వాటర్ ప్లాంట్, రీడింగ్ రూమ్, ఆలయాలు, పాఠశాలను సందర్శించారు. గ్రామంలోని స్వామి వివేకానంద విగ్రహానికి నివాళులర్పించారు. హైదరాబాద్‌కు చెందిన శుభం చిల్డ్రన్స్ వేర్ సహకారంతో గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు 40 మందికి నూతన వస్త్రాలు, వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలకు ఎస్ఆర్‌జీఈసీ ఓఎస్ గద్దె సోమరాజు దాతృత్వంతో స్కానర్ కమ్ ప్రింటర్‌ను బహూకరించారు. గ్రామంలోని ఎకో ఫ్రెండ్లీ విస్తరాకుల పరిశ్రమ కార్మికులకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు.



సింగలూరులో స్వామి వివేకానంద విగ్రహానికి నివాళులర్పిస్తున్న డాక్టర్ సాయినాథ్, డాక్టర్ శ్యామ్

హెల్మెట్ తప్పనిసరి

గుడివాడ, జనవరి 12(ఆంధ్రజ్యోతి): ద్విచక్రవాహనాలు నడిపే వారంతా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని వన్‌టౌన్ సీఐ కొండపల్లి శ్రీనివాస్ సూచించారు. ఆదివారం నెహ్రూచౌక్ సెంటర్‌లో ఏలూరు రేంజ్ ఐజీ సారథ్యంలో ఎస్పీ ఆదేశాల మేరకు సెల్ఫీ పాయింట్ వద్ద ప్రజలకు ట్రాఫిక్ నియమ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వాహనదారులతో ప్రతిజ్ఞ చేయించారు. మద్యం తాగి వాహనాలు నడపొద్దని, కార్ డ్రైవింగ్ సమయంలో సీట్ బెల్టు తప్పనిసరి అని సీఐ సూచించారు. ఎస్సైలు, సిబ్బంది, వాహనదారులు పాల్గొన్నారు.



వాహనదారులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న వన్‌టౌన్ పోలీసులు

గొడవలకు దూరంగా ఉండండి

● రౌడీషీటర్లకు వన్‌టౌన్ సీఐ శ్రీనివాస్ హితవు

అసాంఘిక కార్యకలాపాలు, గొడవలకు దూరంగా ఉండాలని రౌడీషీటర్లకు వన్‌టౌన్ సీఐ కొండపల్లి శ్రీనివాస్ సూచించారు. ఆదివారం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో రౌడీషీటర్లకు ఆయన కౌన్సెలింగ్ నిర్వహించారు. షీటర్లు రాత్రి 11 గంటలు దాటిన తర్వాత బయటకు రావాలంటే పోలీసులు అనుమతి తప్పనిసరి అని తెలిపారు. మద్యం తాగి రోడ్డు మీదకు వచ్చి ప్రజలకు ఆటంకం కలిగించొద్దని హెచ్చరించారు. ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు. గతంలో 15మంది కౌన్సెలింగ్‌కు హాజరయ్యే వారు. ఇప్పుడు 50మంది హాజరయ్యారు.

గోదాదేవికి పసుపుకుంకుమ, సారె సమర్పణ

గుడివాడ, జనవరి 12(ఆంధ్రజ్యోతి): వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో వార్షిక ధనుర్మాస మహోత్సవాల్లో భాగంగా స్వామిని పెండ్లికుమారుడిగా, గోదాదేవిని పెండ్లికుమార్తెగా అలంకరించారు. తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయం నుంచి వేదపండితులు, స్వాములు తెచ్చిన పసుపుకుంకుమ, సారెను మేళతాళాలు, కోలాట నృత్యాలతో వైభవంగా దేవస్థానానికి తీసుకొచ్చి, అమ్మవారికి సమర్పించారు. అమ్మవారి పెండ్లికుమార్తెను చేయడానికి పసుపు కొట్టే కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. అమ్మవారిని పంచామృతాలతో అభిషేకిచారు. కార్యక్రమంలో ధర్మకర్తల మండలి మాజీ చైర్మన్ చలసాని ఇందిరా రమణరావు, ఈవో కె.వి.గోపాలరావు, భక్తులు, గోష్టి సభ్యులు పాల్గొన్నారు.



తిరుచానూరు పద్మావతి ఆలయం నుంచి తెచ్చిన సారెను వేంకటేశ్వరస్వామి ఆలయానికి తీసుకెళుతున్న పండితులు

ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

FLAT FOR SALE

తాడేపల్లిలో కొత్తగా కన్‌స్ట్రక్షన్ చేయబడ్డ 4 BHK ఫ్లాట్ (4300 Sft) 2nd ఫ్లోర్‌లో, పడమర ఫేస్, 2 కార్ల పార్కింగ్ సౌకర్యంతో అమ్మకమునకు కలదు. ✆ 92464 95388
AJB- 438

PLOT FOR SALE

విజయవాడ - హైదరాబాద్, నేషనల్‌హైవే నందు, హైవేకు కేవలం 1 కి.మీ., దూరంలో కంచికచర్ల మం. పేరుకలపాడు గ్రామం వద్ద, తూర్పు ముఖం గల 300 చ.గజాల ఇంటి స్థలం, 100శాతం పూర్తి వాస్తుతో గజం కేవలం రూ. 7,500/- మాత్రమే. వివరాలకు సంప్ర: కృష్ణమూర్తి: 91779 63096. బాబురావు: 94927 27611
AJB- 225608

బెస్ట్ ఇన్వెస్ట్‌మెంట్ ! మీ పెట్టుబడికి ఇదే సరైన సమయం ! రాజధాని అమరావతి కృష్ణా నదీ పరివాహక ప్రాంతంలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న తాడికొండ క్రాస్ రోడ్స్ దగ్గర పొన్నెకల్లు నందు 40 ఎకరాల APCRDA అప్రూవ్డ్ గేటెడ్ కమ్యూనిటీ వెంచర్ నందు ప్రీమియర్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్ సౌకర్యంతో కలవు. సంప్ర॥ 95736 25599.
AJG-357

WANTED

LIC ఏజెంట్స్, బ్రోకర్స్, రియల్ ఎస్టేట్స్, ఉద్యోగులు ఎవరైనా మాకు రోజు 1 గంట పని చేసే పార్ట్ టైమ్ ఏజెంట్స్ కావలెను. నెలకు మంచి ఆదాయం. సంప్ర. సెల్: 9848356777, 9347090425
AJB-225607

ఇల్లు అమ్మకము

విజయవాడ, రాయనపాడు కల్పతరువు ఉడా వెంచర్ నందు గ్రౌండ్ ఫ్లోర్ మరియు ఫస్ట్ ఫ్లోర్ 200 గ॥ల ఈస్ట్ ఫేసింగ్ ఇల్లు అమ్మకానికి కలదు. సంప్ర॥ 94410 77354.
AJG-204078

బిల్డింగ్ అమ్మకము

Commercial Building for sale : విజయవాడ సిటీ, పటమట ఏరియాలో, మీ సేవ ఎదురు పడమర ఫేసింగ్ చ.గ. 165లు గల కమర్షియల్ కాంప్లెక్స్, 2 ఫ్లోర్స్ అమ్మబడును. సంప్ర॥ 98669 06657
AJG-1229

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించబడు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం
GST 5%
REAL ESTATE | SITUATION VACANT | TO LET | AUTOMOTIVE | COMPUTERS | HEALTH CARE | EDUCATION | ENTERTAINMENT
రూ॥ 220/- కలర్ 30% EXTRA
మచిలీపట్నం: 99854 11610, గుడివాడ: 99854 09737, చల్లపల్లి: 99854 11331, మైలవరం: 99854 00421, నందిగామ: 99854 11620, నూజివీడు: 99854 02464, తిరువూరు: 99854 09207, ఉయ్యూరు, పామర్రు: 99854 09737



ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కోసం సంప్రదించాల్సిన నెంబర్లు
✆ 99854 09737, 99854 11610

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావాల్సిన వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు
✆ సర్క్యులేషన్ మేనేజర్ 9985411604,
డీజీఎం : 9885821929, బీఎం : 99854 11234

బ్రాయిలర్ ధరలు

అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	115, 123, 134
చికెన్ విత్ స్కిన్	216
చికెన్ స్కిన్‌లెస్	226

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ.515

ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారుల సంక్రాంతి శుభాకాంక్షలు

మచిలీపట్నం టౌన్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి) : సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా పాడి పంటలతో అలరాలలని, ప్రజలందరూ సుఖ శాంతులతో ఉండాలని మంత్రి కొల్లు రవీంద్ర, బందరు ఎంపీ వల్లభనేని బాలశౌరి, కలెక్టర్ డీకే బాలాజీ, ఎస్పీ ఆర్.గంగాధరరావు, రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేదవ్యాస్, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రామకృష్ణ శుభాకాంక్షలు తెలిపారు.




రుద్రవరంలో ముగ్గుల పోటీలను తిలకిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర, బందలాయి చెరువులో తిలకిస్తున్న మండలి వెంకట్రామ్



గోదాదేవి వేషధారణ చేసిన మహిళలతో వాసవీక్లబ్ ప్రతినిధులు

కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు

కోడూరు, జనవరి 12 (ఆంధ్రజ్యోతి) : కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై కె.చాణిక్య హెచ్చరించారు. కోడూరు తూర్పు వైపున కోడిపందేలు నిర్వహించేందుకు వేసిన టెంట్‌లను తన సిబ్బందితో వెళ్లి తొలగించారు. కోడిపందేలు, పేకాట, ఇతర జూద క్రీడలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

సంప్రదాయానికి ప్రతీక సంక్రాంతి సంబరాలు

మచిలీపట్నం టౌన్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి) : సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామాల్లో నిర్వహించే ముగ్గుల పోటీలు, కబడ్డీ వంటి ఆటల పోటీలు తెలుగువారి సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తున్నాయని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. రుద్రవరం గ్రామంలో నిర్వహించిన ముగ్గుల పోటీలను తిలకించి బహుమతులు అందజేశారు. సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్నారు. భోగిమంటలు వేశారు. చిన్నాపురంలో కబడ్డీ పోటీలను తిలకించి విజేతలకు బహుమతులు అందజేశారు. మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, టీడీపీ నాయకులు కుంచే నాని, తలారి సోమశేఖర్, చిన్నాపురం గ్రామ సర్పంచ్ కాగిత గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

జనసేన ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

అవనిగడ్డ, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): బందలాయిచెరువులో జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. జనసేన పార్టీ నేత కమ్మిలి మారిబాబు, కమ్మిలి సాంబశివరావు నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో విజేతలకు మండలి వెంకట్రామ్ - సాయిసుప్రియ దంపతులు బహుమతులు అందజేశారు. గుడివాక శేషబాబు, బచ్చు కృష్ణకుమారి, బండే కనక దుర్గ తదితరులు పాల్గొన్నారు.

గోదాదేవి వేషధారణ పోటీలు

చల్లపల్లి, జనవరి 12 (ఆంధ్రజ్యోతి) : చల్లపల్లి వాసవీక్లబ్ ఆధ్వర్యంలో శ్రీఆర్యవైశ్య సంఘ భవనంలోని గీతామందిరంలో ఆదివారం గోదాదేవి వేషధారణ, అభినయ పోటీలు నిర్వహించారు. విస్సంశెట్టి దుర్గ ప్రథమ బహుమతిని, గోళ్ల ప్రజ్ఞ ద్వితీయ బహుమతిని, దింటకుర్తి జ్యోతి మూడవ బహుమతిని సాధించారు. విస్సంశెట్టి మొగిలేశ్వర గుప్తా బహుమతులను స్పాన్సర్ చేశారు. వాసవీక్లబ్ నేతలు గోళ్ల ద్రోణ పూర్ణచంద్రరావు, తమ్మన సతీష్‌కుమార్, గోళ్ల వెంకటరత్నం, మహిళా సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం ముగ్గుల పోటీలు నిర్వహించగా, భృగుమళ్ల గాయత్రి, వి.సుమల్య, నంబూరు పూర్ణశ్రీలు వరుస స్థానాలు సాధించారు.

జనసేన ఆధ్వర్యంలో షటిల్ టోర్నమెంట్

చల్లపల్లి, జనవరి 12 (ఆంధ్రజ్యోతి) : సంక్రాంతి సంబరాల్లో భాగంగా జనసేన ఆధ్వర్యంలో చల్లపల్లిలో అవనిగడ్డ నియోజకవర్గస్థాయి షటిల్ టోర్నమెంట్ జరిగింది. ఫైనల్స్‌లో అవనిగడ్డకు చెందిన పాణి, రవి గెలుపొందగా, ట్రోఫీతోపాటు ఐదు వేల రూపాయలు ప్రైజ్‌మనీ అందించారు. రన్నరప్‌గా చల్లపల్లికి చెందిన సుభాష్, అంకబాబు నిలిచారు. రన్నర్ ట్రోఫీతోపాటు రూ.3వేలు ప్రైజ్‌మనీ అందజేశారు. మూడో స్థానంలో చల్లపల్లికి చెందిన రఫీ మాస్టార్, శ్రవణ్ నిలవగా వీరికి ట్రోఫీతోపాటు రెండువేల నగదు అందించారు. బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి యువనేత మండలి వెంకట్రామ్, ఎస్ఐ పీఎస్‌వి.సుబ్రహ్మణ్యంలు అతిథులుగా పాల్గొని విజేతలకు బహుమతులు అందచేశారు. జనసేన నేతలు బొందలపాటి వీరబాబు, అడపా రవి, మిరియాల జితేంద్ర, హెచ్‌ఎం కైతేపల్లి దాస్ మాస్టారు, అయ్యప్ప, సురేష్‌లు నిర్వాహకులుగా వ్యవహరించారు.





విశ్రాంత డ్రాయింగ్ టీచర్ గేదెల అప్పారావును సత్కరిస్తున్న డాక్టర్ మెట్ల మధుసూదనరావు



గురువులను సన్మానిస్తున్న 1984-85 టెన్త్ బ్యాచ్ చల్లపల్లి రాజా హైస్కూల్ పూర్వవిద్యార్థులు

చదువుల తల్లి జ్ఞాపకాలు

ఉల్లాసంగా.. ఉత్సాహంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

మచిలీపట్నం టౌన్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి) : మచిలీపట్నం జైహింద్ హైస్కూల్‌లో 1984-85 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం గోల్డెన్ కన్వెన్షన్ హాలులో సందడిగా జరిగింది. 40 ఏళ్ల క్రితం చదువుకున్న పూర్వ విద్యార్థులు బాల్యంలో జరిగిన సంఘటనలు గుర్తు చేసుకున్నారు. పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ మెట్ల మధుసూదనరావు ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మేళనంలో రమాజ్యోతి, షేక్ మొహిద్దీన్, సన్నిధి నాగసాయి, అర్జా నరేంద్రబాబు తదితరులు ప్రసంగించారు. తమకు విద్య నేర్పిన గురువులను సత్కరించారు.

జవ్వారుపేట రామకృష్ణ పబ్లిక్ స్కూల్..

జవ్వారుపేట రామకృష్ణ పబ్లిక్ స్కూల్‌లో 1983 నుంచి 2023 వరకు విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ మహాసమ్మేళనం బైపాస్‌రోడ్డులోని మిరియాల కన్వెన్షన్ హాలులో సందడిగా జరిగింది. 1983 నుంచి 2023 వరకు రామకృష్ణ పబ్లిక్ స్కూల్‌లో చదువుతున్న 40 బ్యాచ్‌లకు చెందిన పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. పూర్వ విద్యార్థుల సంఘం కన్వీనర్ జంపన శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రవిశంకర్, షేక్ మహమ్మద్ సాహెబ్, డి. శ్రీనివాసన్, ఎంపి జిలానీ తదితరులు పాల్గొన్నారు. కరస్పాండెంట్ రామకృష్ణను ఘనంగా సత్కరించారు. ఆటపాటలతో సాగిన ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తమకు చదువు చెప్పిన గురువులను ఘనంగా సత్కరించారు.

చల్లపల్లి రాజా హైస్కూల్..

చల్లపల్లి, జనవరి 12 (ఆంధ్రజ్యోతి) : చల్లపల్లి రాజా కళాశాల ప్రాంగణం ఆదివారం పూర్వ విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులతో సందడిగా మారింది. 1984-85 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక హైస్కూల్ ప్రాంగణంలోని కళావేదికపై సందడిగా జరిగింది. గురువులను ఘనంగా సన్మానించారు. ఉ డత్తు వెంకటేశ్వరరావు, కొల్లిపర నరేంద్ర, కంతేటి శేఖర్, ఆకుల హరిప్రసాద్, బళ్ల శ్రీను, కంచర్ల దాసు తదితరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు. 1989-90 ప దవ తరగతి పూర్వవిద్యార్థులు 35 వసంతాల స్నేహ మధురిమల వేడుక పేరుతో కళాశాల ఆడిటోరియంలో ఘనంగా జరుపుకున్నారు. గురువులను సన్మానించి ఆశీర్వాదాలు అందుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కొల్లూరి కృష్ణ, సెట్విన్ నారాయణ, చెరుకూరి బాలసుందర్, కొండవీటి నాగరాజు, సిహెచ్.వెంగళరావు, కొడాలి సురేష్ ఏర్పాట్లు పర్యవేక్షించారు.



పెడనలో సాయిబాబా హైస్కూల్..

పెడన, జనవరి 12 (ఆంధ్రజ్యోతి) : శ్రీ సాయిబాబా హైస్కూల్‌లో 1998-99వ సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగాయి. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుని మధుర స్మృతులను నెమరువేసుకున్నారు. పాఠశాలతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఆనాటి గురువులను, హైస్కూల్ ప్రిన్సిపాల్ తిరుపతి మధుసూదనరావు దంపతులను ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు.



జవ్వారుపేట రామకృష్ణ పబ్లిక్ స్కూల్‌లో..



చల్లపల్లి రాజా హైస్కూల్ 1989-90 టెన్త్ బ్యాచ్ పూర్వవిద్యార్థులు



ఎస్ఎన్ గొల్లపాలెంలో మినీ గోకులం ప్రారంభిస్తున్న గోపు సత్యనారాయణ, కాగిత వెంకటేశ్వరరావు

గోకులాలు పాడిరైతులకు వరం

మచిలీపట్నం టౌన్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి) : మినీ గోకులాలు పాడి రైతులకు వరమని జిల్లా తెలుగురైతు అధ్యక్షుడు గోపు సత్యనారాయణ అన్నారు. ఎస్ఎన్‌గొల్లపాలెం, గంటలమ్మపాలెం గ్రామాల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నిర్మించిన గోకులం మినీ షెడ్లను ఆదివారం గోపు సత్యనారాయణ, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు ప్రారంభించారు. మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం రైతులకు అనుకూల ప్రభుత్వమని మరోసారి నిరూపించిదన్నారు. ఎంపీడీవో వెంకటేష్ మాట్లాడుతూ, మినీ గోకులాల షెడ్ల నిర్మాణాలకు 90 శాతం సబ్సిడీ ఇస్తున్నామన్నారు. కూటమి నాయకులు తలారి సోమశేఖర్, అమ్మిరెడ్డి శివయ్య, చండిక పాండురంగారావు, రామధాని వేణు, కృష్ణ, సురేష్, పున్నారావు తదితరులు పాల్గొన్నారు.

నడుపూరులో..



పెడన రూరల్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి) : పశు సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. నడుపూరులో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో నిర్మించిన మినీ గోకులం షెడ్డును ఆయన ప్రారంభించారు. జడ్పీటీసీ సభ్యుడు అర్జా నగేష్, శలపాటి ప్రసాద్, శీరం ప్రసాద్, శీర్ల కృష్ణ, రాజనాల గౌతుమోహనరావు, ఎంపీడీవో జయరామ, వజీర్ పాల్గొన్నారు.

వివేకానందుడి బోధనలు స్ఫూర్తిదాయకం

అవనిగడ్డ, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): స్వామి వివేకానందను నేటితరం యువత ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని ఎన్ఆర్ఐ ప్రొఫెసర్ మూల్పూరి వెంకట్రావు అన్నారు. గాంధీక్షేత్రంలో వివేకానంద జయంతి, జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని మూల్పూరి వెంకట్రావును ఘనంగా సన్మానించారు. ప్రముఖ రచయిత వేమూరి రాజేష్, మూల్పూరి వెంకట్రావులను బుద్ధప్రసాద్ సత్కరించారు. ఈశ్వర్ డ్యాన్స్ అకాడమీ విద్యార్థులు మార్షల్ ఆర్ట్స్, కర్రసాము అలరించాయి. అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడా ప్రాంగణంలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వివేకానంద జయంతి వేడుకలు జరిగాయి. మచిలీపట్నం టౌన్ : వివేకానందుని బోధనలు స్ఫూర్తిదాయకమని పలువురు వక్తలు పేర్కొన్నారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా హిందూ కళాశాలలో వివేకానందుని విగ్రహానికి వివేకానంద సేవా సమితి ప్రతినిధులు సింగరాజు గోవర్ధన్, హిందూ కళాశాల ప్రిన్సిపాల్ కుటుంబరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పెడన : మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని భట్ట జ్ఞాన కోటయ్య జడ్పీ హైస్కూల్‌లో ఆదివారం జాతీయ యువజన దినోత్సవం (స్వామి వివేకానంద జయంతి) నిర్వహించారు. వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులకు వివేకానంద సందేశాలతో కూడిన పుస్తకాలు అందించారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు మట్టా రాధాకృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి వూటుకూరి సుబ్బారావు, కోశాధికారి కాగిత శంకర సాంబశివరావు, హెచ్‌ఎం అద్దంకి అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఎన్ఆర్ఐ ప్రొఫెసర్ మూల్పూరి వెంకట్రావును సత్కరిస్తున్న మండలి బుద్ధప్రసాద్



సూర్యనారాయణ శాంతి కల్యాణం

అవనిగడ్డ రూరల్, జనవరి 12 (ఆంధ్రజ్యోతి) : వేకనూరులో సూర్యనారాయణస్వామి శాంతి కల్యాణం వైభవంగా జరిగింది. పాకలపాటి రాము బ్రహ్మత్వంలో బచ్చు కృష్ణ ప్రసాద్ - ఇందిర, వక్కలగడ్డ కిరణ్ కుమార్ - లీలాదేవి దంపతులు కల్యాణం జరిపించారు. అన్నదానం నిర్వహించారు. తుంగల వీరవసంతరావు - ఇందిర దంపతులు పర్యవేక్షించారు.



మాట్లాడుతున్న సీపీఐ నేత రామకృష్ణ

పేదల పక్షాన నిలిచేది ఎర్రజెండానే

చల్లపల్లి, జనవరి 12 (ఆంధ్రజ్యోతి) : పేదవాడి తరపున పోరాడే జెండా ఎర్రజెండా మాత్రమేనని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ శత వార్షికోత్సవ సందర్భంగా అమరవీరుల సంస్మరణ సభ ఆదివారం రాత్రి వక్కలగడ్డలో జరిగింది. ముఖ్య వక్తగా పాల్గొన్న రామకృష్ణ మాట్లాడుతూ, పోరాటాల పురిటిగడ్డ వక్కలగడ్డ అన్నారు. సీపీఐ శతవసంతాల చరిత్రలో వక్కలగడ్డ గ్రామానికే 90ఏళ్ల చరిత్ర ఉండటం, ఎందరో నేతలు ప్రజలకోసం పాటుపడటం గర్వకారణమన్నారు. చల్లపల్లి జమిందారీ వ్యతిరేక పోరాటంతో కమ్యూనిస్టు పార్టీ వేలాది ఎకరాల భూమిని పేదలకు అందించటం జరిగిందన్నారు. రైతుసంఘం రాష్ట్ర నేత హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ అధ్యక్షతన జరిగిన సభలో అక్కినేని వనజ, కెవివి.ప్రసాద్, సీపీఐ చలసాని రాఘవేంద్రరావు, టి.తాతయ్య, అడ్డాడ ప్రసాద్‌బాబు, యద్దనపూడి మధు, నార్ల వెంకటేశ్వరరావు, చిన్నం కోటేశ్వరరావు, వెలగపూడి ఆజాద్, గుత్తికొండ రామారావు, మల్లుపెద్ది రత్నకుమారి, నక్కా శ్రీను, పాలడుగు రత్నబాబు తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ప్రజానాట్యమండలి రాష్ట్రనేతలు ఆర్.పిచ్చియ్య, చంద్రనాయక్‌ల నేతృత్వంలో కళాకారులు గేయాలు ఆలపించారు.

ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

FLAT FOR SALE

» తాడేపల్లిలో కొత్తగా కన్‌స్ట్రక్షన్ చేయబడ్డ 4 BHK ఫ్లాట్ (4300 Sft) 2nd ఫ్లోర్‌లో, పడమర ఫేస్, 2 కార్ల పార్కింగ్ సౌకర్యంతో అమ్మకమునకు కలదు. ✆ 92464 95388
AJB- 438

PLOT FOR SALE

» విజయవాడ - హైదరాబాద్, నేషనల్‌హైవే నందు, హైవేకు కేవలం 1 కి.మీ., దూరంలో కంచికచర్ల మం. పేరుకలపాడు గ్రామం వద్ద, తూర్పు ముఖం గల 300 చ.గజాల ఇంటి స్థలం, 100శాతం పూర్తి వాస్తుతో గజం కేవలం రూ. 7,500/- మాత్రమే. వివరాలకు సంప్ర: కృష్ణమూర్తి: 91779 63096. బాబురావు: 94927 27611
AJB- 225608

» బెస్ట్ ఇన్వెస్ట్‌మెంట్ ! మీ పెట్టుబడికి ఇదే సరైన సమయం ! రాజధాని అమరావతి కృష్ణా నదీ పరివాహక ప్రాంతంలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న తాడికొండ క్రాస్ రోడ్స్ దగ్గర పొన్నెకల్లు నందు 40 ఎకరాల APCRDA అప్రూవ్డ్ గేటెడ్ కమ్యూనిటీ వెంచర్ నందు ప్రీమియర్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్ సౌకర్యంతో కలవు. సంప్ర॥ 95736 25599.
AJG-357

WANTED

» LIC ఏజెంట్స్, బ్రోకర్స్, రియల్ ఎస్టేట్స్, ఉద్యోగులు ఎవరైనా మాకు రోజూ 1 గంట పని చేసే పార్ట్ టైమ్ ఏజెంట్స్ కావలెను. నెలకు మంచి ఆదాయం. సంప్ర సెల్ : 9848356777, 9347090425
AJB-225607

ఇల్లు అమ్మకము

» విజయవాడ, రాయనపాడు కల్పతరువు ఉడా వెంచర్ నందు గ్రౌండ్ ఫ్లోర్ మరియు ఫస్ట్ ఫ్లోర్ 200 గ॥ల ఈస్ట్ ఫేసింగ్ ఇల్లు అమ్మకానికి కలదు. సంప్ర॥ 94410 77354.
AJG-204078

బిల్డింగ్ అమ్మకము

» Commercial Building for sale : విజయవాడ సిటీ, పటమట ఏరియాలో, మీ సేవ ఎదురు పడమర ఫేసింగ్ చ.గ. 165లు గల కమర్షియల్ కాంప్లెక్స్, 2 ఫ్లోర్స్ అమ్మబడును. సంప్ర॥ 98669 06657
AJG-1229

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం
REAL ESTATE | SITUATION VACANT | TO LET | AUTOMOTIVE | COMPUTERS | HEALTH CARE | EDUCATION | ENTERTAINMENT
రూ॥ 220/-
కలర్ 30% EXTRA
మచిలీపట్నం : 99854 11610, గుడివాడ : 99854 09737, చల్లపల్లి : 99854 11331, మైలవరం : 99854 00421, నందిగామ : 99854 11620, నూజివీడు : 99854 02464 తిరువూరు : 99854 09207, ఉయ్యూరు, పామర్రు : 99854 09737

మీ కుటుంబసభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులకు ఆంధ్రజ్యోతిలో ప్రకటనల ద్వారా తెలియజేయండి.
లీగల్ ప్రకటనలు
ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు
ఎటువంటి ప్రకటనకైనా ఆంధ్రజ్యోతిని సంప్రదించండి.
జన్మదిన, వార్షికోత్సవ శుభాకాంక్షలు
అంతిమయాత్ర, వర్ధంతి, జయంతి
క్లాసిఫైడ్స్
పూర్తి వివరములకు సంప్రదించండి: ఆంధ్రజ్యోతి ప్రాంతీయ కార్యాలయం
సర్వే నెం. 70/1 & 2, వెదురుపావులూరు, ముస్తాబాద, గన్నవరం మండలం, కృష్ణాజిల్లా. సెల్ : 99854 01166
మచిలీపట్నం, పెడన : 99854 11610, చల్లపల్లి : 99854 11331, గుడివాడ : 99854 09737, ఉయ్యూరు, పామర్రు : 99854 09737

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కోసం సంప్రదించాల్సిన నెంబర్లు
✆ 99854 11610, 99854 11331

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావాల్సిన వారు ఈ కింది నెంబర్లను సంప్రదించగలరు
✆ సర్క్యులేషన్ మేనేజర్ 9985411604,
డీజీఎం : 9885821929, బీఎం : 99854 11234